


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప

బుధవారం 29 అక్టోబర్ 2025

పేజీలు - 08


రిమ్స్‌లో కార్మికులను వేధించడం

## అన్యాయం

ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రశంకర్ రెడ్డి



5లో

భారీ వర్షాలకు ప్రజలు

## అప్రమత్తంగా ఉండాలి

జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ఆదేశాలతో - ప్రమాదాలపై అప్రమత్తం

వర్షంలో వృద్ధురాలికి తోడుగా - తహసీల్దార్ శ్రీవాణి..



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మొంతా తుఫాను కారణంగా జిల్లాలో వర్షాలు విస్తారంగా కురుస్తున్న నేపథ్యంలో, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ఆదేశాలమేరకు, ఆర్డీవో జాన్ ఇర్విన్ పర్యవేక్షణలో ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది, ఈ క్రమంలో వల్లూరు మండల తహసీల్దార్ శ్రీవాణి మానవతా హస్తం ..మిగతా 2పేజీలో

తుఫాన్ పరిస్థితులపై

## మంత్రి సవిత ఆరా

వార్త 2వ పేజీలో

● బిగ్ అలర్ట్..






# మొంథా అలజడి





కడప బ్యూరో - మేజర్‌న్యూస్

మొంథా తుఫాన్ కారణంగా జిల్లా వ్యాప్తంగా ముసురుపట్టి వర్షాలు కురుస్తున్నాయి. నల్లని మబ్బులతో ఆకాశం మేఘావృతమై రెండు రోజులుగా జడివాన పట్టుకుంది. ఎడతెగక చిరుజల్లులు కురుస్తూనే ఉన్నాయి. జిల్లాకు ఫ్లాస్‌ఫ్లడ్ వచ్చే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ శాఖ హెచ్చరించడంతో విపత్తును ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉంది. జిల్లాలో ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పంట నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. వాగులు, వంకలు, చెరువుల వద్ద సహాయక చర్యలు చేపట్టారు. పరివాహక ప్రాంతాలలలో 24 గంటలు సిబ్బంది సిద్ధంగా ఉంది. తుపాన్‌కు సంబంధించి పలు సామాజిక మాధ్యమాలలో వచ్చే పుకార్లులను ప్రజలు నమ్మి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా అధికారులు సూచిస్తున్నారు. కానీ అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో రిజర్వాయర్లు, చెరువుల్లో నీటి మట్టంపై.. నిఘా ఉంచి సహాయక చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశారు.

2 పేజీలో

- మొంథా తుఫాన్ ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా వర్షాలు
- ఫ్లాస్ ఫ్లడ్ వచ్చే అవకాశం ఉందని ఏపీ విపత్తుల శాఖ హెచ్చరికలు
- ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధం
- 84 వరద ప్రభావిత గ్రామాలు, 17,060 కుటుంబాలు గుర్తింపు
- అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలింపు..
- 106 పునరావాస కేంద్రాలు ఏర్పాటు
- జనరేటర్లు, మంచినీరు, ఆహార ప్యాకెట్లు రెడీ..
- కేంద్రస్థాయిలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తం
- సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు పరిశీలిస్తున్న ఇరిగేషన్ అధికారులు
- భద్రతా చర్యలపై సమీక్ష..



జిల్లా అటవీ శాఖ అధికారి వినిత్ కుమార్

40 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ముగ్గురు అరెస్ట్, ఒకరు పరారీ

స్మగ్లర్లపై ప్రత్యేక నిఘా

ఎర్రచందనం స్మగ్లర్ల నిరోధానికి

## కఠిన చర్యలు

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ఎర్రచందనం స్మగ్లర్ల నిరోధానికి కఠిన చర్యలు తీసుకుంటామని వైఎస్ఆర్ జిల్లా అటవీ శాఖ వినిత్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక వేంపల్లె అటవీశాఖ క్షేత్రంలో ఎర్రచందనం స్మగ్లర్ల వివరాలను ఆయన వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు వేంపల్లె అటవీ క్షేత్ర అధికారి పి.బాల సుబ్రమణ్యం పర్యవేక్షణలో సిబ్బంది గౌరివికనుమ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని బోనగొంది చెరువు బీట్ ప్రాంతంలో కుంబింగ్ నిర్వహించారు. అక్రమంగా ఎర్రచందనం చెట్లను నరికి, వీటిని దుంగలుగా మార్చి స్మగ్లింగ్ చేసేందుకు ప్రయత్నిస్తున్న 40 ఎర్రచందనం దుంగలు కలిగిన స్మగ్లర్ల గుంపును ..మిగతా 2పేజీలో

దువ్వూరులో ...

## భారీ వర్షం

పంటలన్నీ పూర్తిగా దెబ్బతింటాయని రైతులలో ఆందోళన



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** దువ్వూరు మండలంలో మంగళవారం ఉదయం నుంచి భారీవర్షం కురిసింది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు 29మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందని గణాంకాధికారి తెలిపారు. మండల పరిధిలోని దువ్వూరు, గుడిపాడు. చిన్నసింగనపల్లె, గొల్లపల్లె, చల్లబసాయపల్లె, మదిరేపల్లె, నీలాపురం, దాసరిపల్లె,, చింతకుంట, మిర్జాకాన్ పల్లె, కానగూడూరు, జిల్లెల్ల, ఏకోపల్లె, ఎంకుపల్లె, మూడిండ్లపల్లె, పెద్ద జొన్నవరం, ఎర్రబల్లె, మురళీనగర్, గోపులాపురం, బుక్కాయపల్లె, ఇడమడక, బయనపల్లె తదితర గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. 29 మీ. మీ వర్షపాతం నమోదైందని మండల గణాంకాధికారి గురువీర కుమార్ తెలిపారు. ప్రస్తుతం వర్షం కురవడం వల్ల రైతులు కేపీ ఉల్లి పంట, మినుము పంటలు పూర్తిగా ..మిగతా 2పేజీలో

# ఎర్రచందనం స్మగ్లర్ల నిరోధానికి కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)



గుర్తించారు. ఈ ఆపరేషన్‌లో ముగ్గురు స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నారు. ఇతరులు అక్కడి నుంచి పారిపోయారు. అరెస్టయిన వ్యక్తులు శ్రీసత్యసాయి జిల్లా తలుపుల మండలానికి చెందిన పొతలపల్లి మల్లికొండ, కె.వీరాంజనేయులు, కె.చెన్నకేశవులుగా గుర్తించారు. అలాగే ఈ గుంపుకు సంబంధించి ప్రధాన నాయకుడైన కలువపల్లి మనోహర్ నాయుడు పరారీలో ఉన్నాడు. పరారైన ప్రధాన నాయకుడితో పాటు ఇతరులను పట్టుకునేందుకు విచారణ కొనసాగిస్తున్నట్లు జిల్లా అటవీ శాఖ అధికారి వినిత్ కుమార్ వెల్లడించారు. అక్రమ ఎర్రచందనం రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టుబడిన 40 ఎర్రచందనం విలువ సుమారు రూ.2,13,692 లని, ఒక మోటార్ బైక్ స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె డిఆర్ఓ సుబ్బయ్య, సిబ్బంది బి.వి.సుబ్బయ్య, శివమోహన్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, బద్వేల్ డిఆర్ఓ శేషయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# దువ్వూరులో భారీ వర్షం

(మొదటి పేజీ తరువాయి)

పనికిరావు అని రైతులు దిగులు చెందుతున్నారు. ఈ వర్షం వల్ల మినుము ఉల్లి పంటలకు దెబ్బతినే అవకాశం ఎక్కువ శాతం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పసుపు, వరి పంట రైతులు కూడా ఎక్కువ తెమ శాతం ఉండడం వల్ల దెబ్బతింటాయని అంటున్నారు . మండలంలోని సోమవారం 4 గంటలనుంచి తుఫాన్ మొదలు అయింది. అయితే మంగళవారం ఉదయం 7 గంటల నుంచి వర్షం ఎక్కువ పడుతూ వచ్చింది. సాయంత్రం నాలుగు గంటలకల్లా 29 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు తెలిపారు. సాయంత్రం నుంచి వర్షం విడవకుండా కురుస్తుడటంతో రైతులు చాలా ఆందోళన చెందుతున్నారు. ఇంకా రెండు రోజులు వర్షం పడుతుందని, ప్రభుత్వ అధికారులు హెచ్చరించడంతో రైతులు పంటలను పూర్తిగా వదులుకోవాల్సి వస్తుందని దిగులు చెందుతున్నారు. తుఫాను చాలించిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం పంటలను సర్వే చేసి రైతులు సాగుచేసిన ప్రతి పంటకు నష్ట పరిహారం చెల్లించాలని రైతులు, రైతు సంఘ నాయకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## తుఫాన్ పరిస్థితులపై మంత్రి సవిత ఆరా

**కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్:** జిల్లాలో తుఫాన్ పరిస్థితులపై జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఆరా తీశారు. కడప కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఎస్పీ నచికేత విశ్వనాథ్, జేసీ అదితి సింగ్ కు మంత్రి ఫోన్ చేసి అడిగి తెలుసుకున్నారు. మొంథా తుఫాన్ తో అప్రమత్తంగా ఉండాలని ఆదేదించారు. లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని మంత్రి సవిత సూచించారు. వైద్య సిబ్బందిని, వ్యవసాయ శాఖ సిబ్బందిని క్షేత్ర స్థాయికి పంపాలన్నారు. వర్షాలు, పంట నిల్వలపై రైతులకు అవగాహన కల్పించండి. అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ తుఫాన్ నష్టాలకు అడ్డుకట్ట వేయాలని ఆదేదించారు. జిల్లాలో తుఫాన్ పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారమివ్వాలని సూచించారు.

## పెన్నానదీ పరీవాహ ప్రజలకు సూచనలిచ్చిన ఆర్డీవో, తహసీల్దార్

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మొంథా తుపాన్, మండలంలోని రామేశ్వరంలో వున్న పెన్నా నదికి 5000 క్యూసిక్ నీరు మైలవరం నుండి సోమవారం వదిలిన కారణంగా మంగళవారం జమ్మలమడుగు ఆర్డీవో సాయి శ్రీ, తహసీల్దార్ గంగయ్య మండలంలోని రామేశ్వరం, చౌడూరు గ్రామాలలో పెన్నా నదిని పరిశీలించారు. ఈ నేపథ్యంలో నది పరివాహక ప్రాంతంలో ప్రజలు జాగ్రత్తగా వుండాలని, నది వద్దకు వెళ్లరాదని సూచించారు. ప్రొద్దుటూరు నుండి ఆర్టీపిపి కి వెళ్ళు దారి పైకి నీరు వచ్చె వారు జాగ్రత్తగా ప్రయాణించాలని తెలిపారు.

# మొంథా అలజడి!

(మొదటి పేజీ తరువాయి)

మొంథా తుఫాన్ ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా వర్షాలు పడుతున్నాయి. సోమవారం సాయంత్రం నుంచి చిరుజల్లులు కురుస్తూనే ఉన్నాయి. మంగళవారం ఉదయం నుంచి కూడా వర్షం పడుతూనే ఉంది. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు 760 మి.మీటర్ల వర్షం కురిసింది. జిల్లాకు భారీ వర్ష సూచన ఉండటంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంది. లోతట్టు ప్రాంతాలను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేసింది. జిల్లాలోని కడప, బద్వేల్, జమ్మలమడుగు, పులివెందుల డివిజన్ల వారిగా ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసింది. భారీ వర్షాలు కురిస్తే వరద బారిన పడే బద్వేల్ డివిజన్‌లో 15 గ్రామాల్లో 2157 కుటుంబాలను, జమ్మలమడుగు డివిజన్‌లోని 31 గ్రామాల్లో 13,043 కుటుంబాలు, కడప డివిజన్‌లో 21 గ్రామాల్లో 1200 కుటుంబాలు, పులివెందుల డివిజన్‌లో 17 గ్రామాల్లోని 660 కుటుంబాలను కలిపి మొత్తం 84 గ్రామాల నుంచి 17,060 కుటుంబాలను అవసరమైతే తరలించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉంది. ఆమేరకు 106 పునరావాస కేంద్రాలను జిల్లా వ్యాప్తంగా సిద్ధం చేశారు. ఇందులో బద్వేల్ డివిజన్‌లో 15, జమ్మలమడుగులో 31, కడపలో 43, పులివెందులలో 17 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎమ్మార్వోలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఎప్పటికప్పుడు పరిస్థితులను అంచనా వేస్తున్నారు. మరోవైపు అత్యవసర సహాయ సమాచార నిమిత్తం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కంట్రోల్ రూంతో పాటు కడప, జమ్మలమడుగు, బద్వేలు,పులివెందుల ఆర్డీవో కార్యాలయాల్లో 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. వరద సహాయక చర్యల కోసం ప్రత్యేక రక్షణ సిబ్బంది, రెస్క్యూ టీము, ఫైర్ సిబ్బంది, బోట్లను సిద్ధంగా ఉంచారు. జనరేటర్లు, మంచినీటి ప్యాకెట్లు, ఆహార ప్యాకెట్లు సిద్ధంగా ఉంచారు. గ్రామాల్లోని పాత భవనాలు జడివానతో నానుతూ కూలిపోయే ప్రమాదం ఉండటంతో అధికారులు అటువంటి వారిని పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. కలసపాడు మండలంలోని ఇటుకలపాడులో పాతమిద్దె కూలింది.

**సహాయక చర్యలపై దృష్టి సారించండి..**

**అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**

మొంథా తుఫాన్ నేపథ్యంలో.. జిల్లాలో భారీ వర్షాలు కురుస్తుండడంతో రిజర్వాయర్లు, చెరువుల్లో నీటి మట్టంపై.. అప్రమత్తంగా ఉంటూ.. సహాయక చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశారు. మొంథా తుఫాను వర్షాల పరిస్థితులను ఎదుర్కొనే సహాయక చర్యలు, సంసిద్ధతపై..కలెక్టర్, జేసీ అదితి సింగ్, జిల్లా స్థాయి అధికారులతో మంగళవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పంట



నష్టం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, అత్యవసర సహాయక చర్యలపై తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భారీవర్షాల కారణంగా జిల్లాలో అన్ని నదులు, రిజర్వాయర్లలో నీటి మట్టం పెరిగిందని, ఇంకా వరదనీరు పెరిగే అవకాశాలు ఉండడంతో.. అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. రిజర్వాయర్లు, చెరువులపై ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం.. అన్ని ప్రాజెక్టులలకు అధికంగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో.. అక్కడి ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు.. అప్రమత్తంగా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను కూడా అప్రమత్తం చేయాలని, చెరువులకు గండ్లు పడకుండా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు నిరంతర నిఘా ఉంచాలన్నారు. ముందు జాగ్రత్తగా.. రిజర్వాయర్లు, చెరువులు, నదీ తీరప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. పరిస్థితులను బట్టి లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు.. అవసరమైన సహాయక చర్యలను సిద్ధం చేసుకోవాలన్నారు.

**కంట్రోల్ రూమ్స్ వివరాలు..**

నెంబర్లను సద్వినియోగం చేసుకునేలా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.
జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, కడప కంట్రోల్ రూమ్: 08562 – 246344
ఆర్డీవో కార్యాలయం, కడప : 08562 – 295990, జమ్మలమడుగు : 95028 36762, బద్వేలు : 6301432849
పులివెందుల : 8919134718. ఈ కంట్రోల్ రూమ్ నంబర్లతో పాటు ఆయా మండలాల తహసీల్దార్ కార్యాలయాలకు కానీ ఫోన్ ద్వారా తెలియజేయండి

**బుగ్గవంక ప్రాజెక్టును పరిశీలించిన కలెక్టర్..**

మొంథా తుఫాను పరిస్థితుల నేపత్యంలో.. కడప నగర సమీపంలోని బుగ్గవంక ప్రాజెక్టును కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. రిజర్వాయర్ లో నీటిమట్టం, ప్రాజెక్టు గేట్లు, బండ్‌ల భద్రతను అపరిశీలించి.. తుఫాను ప్రభావ పరిస్థితులపై అప్రమత్తత, నీటి సామర్థ్యం, నీటి విడుదల తదితర అంశాలపై ఇరిగేషన్ ఇంజినీరింగ్ అధికారులకు అపలు సూచనలు చేశారు. ప్రాజెక్టు పరిశీలనలో భాగంగా జిల్లా కలెక్టర్ తో పాటు హాజరైన కడప నగర మేయర్ ముంతాజ్ బేగం, కేఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇరిగేషన్ అధికారులు అన్ని సాగునీటి ప్రాజెక్టులను పరిశీలించి భద్రతపై పలు చర్యలు తీసుకుంటున్నారు.

# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

చూపుతూ వర్షంలోనే వృద్ధురాలికి అండగా నిలిచారు, మండల పరిధిలోని సి.కొత్తపల్లి గ్రామానికి చెందిన చిలుమూరి రామలక్ష్మమ్మ (75) తన ఇంటిలో ఒంటరిగా నివసిస్తూ ఇల్లు కూలిపోతుందనే పరిస్థితుల్లో ఉండగా, ఆ విషయాన్ని స్థానికులు విఆర్వో ఖాజా తహసీల్దార్ శ్రీవాణి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆమె వర్షంలోనూ ఆ వృద్ధురాలు నివసించే ఇంటికి వెళ్లి ఆమెను పరామర్శించారు, భయపడవద్దని ధైర్యం చెబుతూ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన గంగాయపల్లి ఏపీ మోడల్ స్కూల్ షెల్టర్ హోమ్‌కు ఆటో ద్వారా తరలించి భోజనం, వైద్య పరీక్షలు, మందులు వంటి అన్ని సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకున్నారు, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, ఆర్డీవో జాన్ ఇర్విన్ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా ముందస్తు చర్యలు చేపట్టినట్లు తహసీల్దార్ శ్రీవాణి తెలిపారు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సందీప్‌తో కలిసి ప్రతి గ్రామంలో పరిస్థితులను పర్యవేక్షిస్తూ ప్రజలకు ధైర్యం నింపుతున్నట్లు చెప్పారు, మండల టిడిపి అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్ లేబాక నాగేశ్వర్‌రెడ్డి, ఎర్రమాచు రామసుబ్బారెడ్డి, రెవెన్యూ సిబ్బందితో కలిసి ఆదినిమాయపల్లి ఆనకట్ట, అంబవరం చెరువులను సందర్శించి నీటి మట్టం స్థితిని స్వయంగా పరిశీలించారు. పాత గోడలు, మట్టి మిద్దల స్థితిపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీవాణి మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ ఆదేశాలతో ఆర్డీవో జాన్ ఇర్విన్ పర్యవేక్షణలో ప్రతి అధికారికి ప్రజల భద్రతే ప్రాధాన్యం ఇస్తూ, వల్లూరు మండలంలో ఎవరూ ఇబ్బంది పడకుండా, వర్షం వల్ల ఏ గ్రామంలోను ఎవరు నిర్లక్ష్యం చెందకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు, ప్రజల ఆరోగ్యం, భద్రత



కోసం అధికారులు 24 గంటలు అందుబాటులో ఉన్నారని తెలిపారు, ప్రభుత్వం ముందస్తు చర్యల్లో భాగంగా గంగాయపల్లి ఏపీ మోడల్ స్కూల్, జడ్పీహెచ్ఎస్ స్కూల్ లను షెల్టర్‌లుగా సిద్ధం చేశామని తెలిపారు, ప్రజలు తమ ఇళ్లలో ఇబ్బందులు ఎదుర్కొంటే వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు, వానలు తగ్గేవరకు వాగులు, వంకలు, ఆనకట్టలు, పుష్పగిరి నది వద్దకు ఎవరు వెళ్లరాదు, చేపలు పట్టడానికి లేదా చూడటానికి ప్రయత్నించకూడదు. వర్షాల్లో విద్యుత్ వైర్లకు, స్తంభాలకు దగ్గరగా వెళ్లకూడదు. నీరు నిలిచిన ప్రదేశాల్లో కరెంటు ప్రమాదాలకు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు, ప్రజలందరూ ఒకరికి ఒకరు సహకరించి, ఎవరైనా ఇబ్బందులు ఎదుర్కొంటే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు, వారితోపాటు వీఆర్వో కాజా, వీఆర్వో సుభాష్ టైపిస్ట్ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## గుజ్జుల ఈశ్వరయ్యకు సన్మానం

కొండాపురం, మేజర్‌న్యూస్: సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కడప జిల్లా ముద్దుబిడ్డ, నిరంతర పోరాట యోధుడు కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య మొదటిసారిగా కడపకు విచ్చేసిన సందర్భంగా ఆయనకు కడప హరిత హొటల్లో అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా కొండాపురం మండల భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం మనోహర్ బాబు. పి వెంకటరమణ. టి సుబ్బారావు. సి శివారెడ్డి. ఎం జయంతు. జి వెంకటేశు. ఎస్ ఖాదర్ బాషా. ఎల్ కనకరాజు. పి వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.



## మొంథా తుఫాను నేపథ్యంలో బుగ్గవంక ప్రాజెక్టు పరిశీలించిన కలెక్టర్




**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాను పరిస్థితుల నేపథ్యంలో కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలంలో ఉన్న బుగ్గవంక ప్రాజెక్టును మంగళవారం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజర్వాయర్‌లోని నీటిమట్టం, ప్రాజెక్టు గేట్ల స్థితి, బండ్‌ల భద్రత తదితర అంశాలను సమీక్షించారు. తుఫాను ప్రభావం దృష్ట్యా నీటి సామర్థ్యం, నీటి విడుదల విధానం, భద్రతా చర్యలపై ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ అధికారులు, స్థానిక ప్రజలకు అప్రమత్తత పాటించాలని సూచించారు. ప్రాజెక్టు పరిశీలనలో కడప నగర మేయర్ ముంతాజ్ బేగం, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, జనసేన పార్టీ నాయకులు జివి రమణ, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైస్సార్సీపీని వీడి టీడీపీలో చేరిన 40 కుటుంబాలు - ఆహ్వానించిన బీటెక్ రవి



**లింగాల, మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గంలోని వైస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలింది. లింగాల మండలం, అంకెవానిపల్లి గ్రామంలో సుమారు 40 వైస్సార్సీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. లింగాల మండల టీడీపీ అధ్యక్షులు యమ్మనూరు విశ్వనాథ రెడ్డి, లింగాల మండల టీడీపీ ఇంచార్జ్ దేవిరెడ్డి సంజీవరెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్ధసారథి రెడ్డి ఆధ్వర్యంలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సమక్షంలో టీడీపీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారికి బీటెక్ రవి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పులివెందుల టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి మాట్లాడుతూ టిడిపి పాలన చేస్తున్న అభివృద్ధి పనులను చూసి వైసీపీ నుండి టిడిపిలోకి చేరికలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మార్కెట్‌యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, తదితర టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొంథా తుఫాను నేపథ్యంలో సహాయక చర్యలకు సిద్ధం

### మున్సిపల్ కమిషనర్ శేషఫణి



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాన్ నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పురపాలిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నట్లు మంగళవారం మున్సిపల్ కమిషనర్ శేష ఫణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మున్సిపల్ పరిధిలో త్రాగునీటి సరఫరాకు అంతరాయం లేదని అన్నారు. తాగునీటి సరఫరా అంతరాయం ఏర్పడితే రెండు నీళ్ల ట్యాంకర్లను సిద్ధంగా ఉన్నాయన్నారు. అధికంగా వర్షపు నీరు ఉన్నచోట నీటిని మళ్లించేందుకు వర్షాల ధాటికి చెట్లు చెట్లు పడిపోయిన వాటిని తొలగించేందుకు రెండు జెసిబిలను ఏర్పాటు చేశామని నీటిని పంపిణీ చేయుటకు రెండు వాహనాలు, వీధిలైట్లకు సంబంధించిన సామాగ్రిని కొనుగోలు చేయడంతో పాటు ముగ్గురు సిబ్బందిని కూడా అందుబాటులో ఉన్నారని తెలిపారు. మున్సిపల్ పరిధిలో ఎలాంటి అంతరాయం లేకుండా మున్సిపల్ యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలియజేశారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### తహశీల్దార్ సంజీవరెడ్డి




**దువ్వూరు,మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాను వర్షప్రభావం వల్ల లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల తహశీల్దార్ వేమిరెడ్డి సంజీవరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం దువ్వూరు మండల పరిధిలోని పెద్ద జొన్నవరం, జిల్లెల్ల గ్రామాలను తహసీల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి, రెవిన్యూ సిబ్బందితో కలసి గ్రామాలను సందర్శించారు. అనంతరం అక్కడ ప్రవహిస్తున్న వాగులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాలైన నేలటూరు, పెద్ద జొన్నవరం, జిల్లెల్ల, కానగూడూరు గ్రామాలల్లో నివసిస్తున్న ప్రజలకు ముందస్తు చర్యల్లో భాగంగా వర్షం కురుస్తున్న సమయంలో ఎవరు బయటకు రావద్దని నీటి ప్రవాహ సమయంలో ఎవరు నీటిలోకి దిగవద్దని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అక్కడ పారుతున్న అలుగు, వాగును ఆయన పరిశీలించారు. మొంథా తుఫాను కారణంగా గ్రామపంచాయతీలను సందర్శించామని ఈ పంచాయతీ డేంజర్ జోన్‌లో ఉందని ఏటువంటి పరిస్థితులను అయినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమం డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్, మండల సర్వేయర్ మదన్ కుమార్ రెడ్డి, వీఆర్వో సౌజన్య, తదితరులు పాల్గొన్నారు

## సండ్రపల్లి చెరువును సందర్శించిన ఆర్డీవో

### వర్షం వల్ల ప్రజలు ఇబ్బందులు గురికాకుండా చూడాలని అధికారులకు ఆదేశం




**బద్వేల్ (గోపవరం), మేజర్‌న్యూస్:** మొందా తుఫాన్ నేపథ్యంలో బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్, ఎం ఎస్ ఓగోపవరం, డిఈఈ ఇరిగేషన్ అధికారులు మరియు తహశీల్దార్ త్రిభూవన్ రెడ్డి, గోపవరంల రెవెన్యూ సిబ్బందితోతో కలిసి గోపవరం మండలంలోని సండ్రపల్లి చెరువును పరిశీలించారు. చెరువు సమీపంలో ఎక్కడైనా గండ్లు ఏర్పడ్డాయని రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ప్రమాదం సంభవించిన చోట వారందరిని పురావసర కేంద్రాలలో బస్సు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.

## తుపాన్ నేపథ్యంలో ప్రజలు అధికారుల సూచనలు పాటించాలి

### తహసీల్దార్, రూరల్ ఎస్సై




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** తుఫాన్ ప్రభావంతో ఎటువంటి నష్టం జరుగకుండా చర్యలు చేపట్టామని, ప్రజలు ధైర్యంగా ఉండి, అధికారుల సూచనలు పాటించాలని తహసీల్దార్ గంగయ్య, రూరల్ ఎస్సై కె.సి.రాజు సూచించారు. మంగళవారం వారు మండలంలోని బంక చిన్నాయపల్లె గ్రామంలో ప్రజలను తుఫాను నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎవరూ కూడా అనవసరంగా ఇంటి నుంచి బయటికి రాకూడదని సూచించారు. పశువులను, పక్షులను కట్టేయకుండా వదలాలని తెలిపారు. అధికారులు ఇచ్చే సలహాలు, సూచనలు పాటించి తుపాను నుండి సురక్షితంగా వుండాలని వివరించారు.

## సోమశిల జలాలలోతట్టు ప్రాంతాలను సందర్శించిన బిజెపి నాయకుడు సతీష్ రెడ్డి



**బద్వేల్, మేజర్‌న్యూస్:** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం స్తంభించడంతో బద్వేల్ నియోజకవర్గ బిజెపి నాయకులు పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి సోమశిల ప్రాజెక్టు వెనుక జలాల పరివాహక ప్రాంతమైన వైయస్సార్ కడప జిల్లా గోపవరం మండలంలోని కొన్ని లోతట్టు ప్రాంతాలను ఆయన పర్యటించారు. కొన్ని గ్రామాలు జలదిగ్బంధం లో చిక్కుకొని ఉండడంతో ఆ ప్రాంత అధికారుల ద్వారా ప్రజలకు అందుకున్న సహాయక వివరాలు అడిగి తెలుసుకున్నారు అధికారుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తూ నాయకుడిగా ఆ ప్రాంత సమస్యపై స్పందించి 70 ఏళ్ల పైబడిన వృద్ధులకు దుప్పట్లు మరియు తిను బండారాలను పంచిపెట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రకటనలు ప్రజలు గమనిస్తూ అవసరమైతే స్థానిక అధికారులకు సమస్యను తెలియజేయాలని, ఉండాలని మెంతా తుఫాను ప్రభావం ఎక్కువగా ఉన్నందున ప్రజలు బయటికి రావద్దని మృతి కారులు చేపలు వేటకు వెళ్ళద్దని సూచించారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో ప్రజలు అధైర్యపడవద్దని కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ప్రజలకు ఆయన భరోసా ఇచ్చారు.

## తుఫాన్‌తో ఎడతెరిపిలేని వర్షం

### వర్షాలపై అధికారుల పర్యవేక్షణ




**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** తుఫాన్ ప్రభావంతో మండలంలో మంగళవారం ఉదయం నుండి రాత్రి వరకు ఎడతెరిపిలేని వర్షం కురుస్తోంది మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసులు తాహశీల్దార్ మనోహర్ రెడ్డి ఎంపీడీవో రామనాథరెడ్డి ఎస్ఐ వెంకటరమణ వర్షంలోనే గ్రామాల్లో పర్యటించి ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు కుందూ నది పరివాహకం వంకలు దగ్గరలో ఉన్న గ్రామాల ప్రజలను మరింత అప్రమత్తం చేస్తున్నారు ఉదయం నుండి అధికారులు పర్లపాడు అర్కటవేముల,దద్దనాల, కూలూరు, టంగుటూరు, వెలవలి తదితల గ్రామాల్లో పర్యటించి గ్రామపంచాయతి రెవెన్యూ అధికారులు వైద్య సిబ్బందితో సమీక్షించారు మొంథా తుఫాన్ ప్రభావంతో మండలంలో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు15.2 మిమి వర్షపాతం నమోదయింది వర్షనమోదు చూస్తే దగ్గరలోని దువ్వూరు చాపాడు మండలాల్లో ఇదే వర్షపాతం నమోదయింది వర్షాలతో కుందూ నది వంకల వద్దకు ఎవరు వెళ్లకూడదని అధికారులు పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు ఎడతెరిపిలేని వర్షంతో మట్టి మిద్దెలు కూలిపోయే అవకాశం ఉంటుందని ప్రజలు సురక్షితమైన ఇళ్లల్లోకికి వెళ్లాలని ఆయా గ్రామ ప్రజలకు సూచించారు పైతట్టు ప్రాంతాలు నంద్యాల జిల్లాలో తుఫాన్ ప్రభావంతో వర్షం కురుస్తున్నప్పటికీ జిల్లా సరిహద్దులోని రాజోలి ఆనకట్ట నుండి సాయంత్రంకుందూ నదిలోకి 8520 వేల క్యూసెక్కుల సాధారణ ప్రవాహం ఉందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

## అసంపూర్తి పనులను పూర్తి చేయండి

### ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికీ సంబంధించి అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సౌరభ్ గౌర్‌ని కోరారు. మంగళవారం విజయవాడలో ప్రిన్సిపాల్ సెక్రటరీని ఎమ్మెల్సీ కలిశారు. వేంపల్లెలోని ప్రభుత్వ ఆసుపత్రికీ తగిన నిధులు మంజూరు చేసి అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరారు. దీంతో ప్రిన్సిపాల్ సెక్రటరీ స్పందించారు. వీటి కోసం గతంలో నాబార్డు కింద నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఆ పథకం పూర్తైందని, నిధుల సమస్య ఏర్పడిందన్నారు. ఇతర కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా నిధులు సమకూర్చి ఆసుపత్రి భవనాల నిర్మాణ పనులు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు జీవి రమణ తదితరులు పాల్గొన్నారు.

# కోటి సంతకాలతో కూటమి కుట్రలను తిప్పికొడదాం

## కోటిసంతకాల సేకరణకు విశేష స్పందన - వైసిపి సింహాద్రిపురం మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి

**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** కోటి సంతకాలతో కూటమి కుట్రలను తిప్పికొడదామని, వైద్య కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుందామని వైయస్ఆర్‌సీపీ సింహాద్రిపురం మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్య మంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీలపై ప్రైవేటీకరణ నిలిపివేయాలని గత రెండు మూడు రోజుల నుంచి సింహాద్రిపురం మండలంలో ఆయా గ్రామాలకు ఇచ్చిన పరిశీలకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలు జరుగుతున్నాయి. 20 పంచాయతీలకు గాను దాదాపు ఇప్పటికే కోరగుంటపల్లె,లోమడ, గూడూరు,నంద్యాలం పల్లె, సుంకేసుల, పైడిపాలెం, చెర్లోపల్లె, పూర్తిచేసుకుని మిగతా పంచాయతీలు కూడా రెండు మూడు రోజుల్లో కంప్లీట్ చేసి సింహాద్రిపురం మండలం సంతకాల సేకరణ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గంలో మొదటి స్థానంలో నిలవాలని మండలంలో ఉన్నటువంటి నాయకులను కార్యకర్తలను కలుపుకొని పోతూ ఈ



యొక్క కార్యక్రమాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుందామని మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, హృషీ కేశవరెడ్డిలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల వైకాపా నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వర్షంలోనే యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన పనులు



**కాశి నాయన మేజర్‌న్యూస్ :** మండలంలోని బాలాయపల్లె సచివాలయ పరిధిలో యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్య పనులు పంచాయతీ సెక్రెటరీ ఎన్. అశోక్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మురికి నీటిని తొలగించారు. అనంతరం వారు మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చిన నీటిని వారి వారి ఇండ్ల వద్ద నిల్వ ఉంచుకోకుండా చూసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉన్నట్లయితే తద్వారా దోమలు ఎక్కువై ప్రజలు అనారోగ్యాల పాలవుతారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏర్పడిన ముంతా తుఫాన్ లో భాగంగా పాడుబడిన కొట్టాలలో మరియు మట్టితో కూడిన మిద్దెలలో ఆవాసం ఉండరాదని, అలా ఎవరైనా ఉన్నట్లయితే వారికి ప్రత్యామ్నాయంగా దగ్గరలో ఉన్న సచివాలయాలలో కానీ ప్రభుత్వ పాఠశాలలో ఉండేందుకు షెల్టర్ కల్పిస్తామని అన్నారు. ఈరోజు రేపు మీరు ఇళ్లలోనుండి బయటికి రాకుండా, రాత్రిపూట పడే వర్షానికి ఉరుములకు మెరుపులకు అపాయకరమైన పరిస్థితుల నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ పాలకొల్లు ఈశ్వర్ రెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

## టీటీడీ కళ్యాణ మండపం వినియోగంపై హర్షం



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం వినియోగంలోకి రావడం పట్ల బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక బిజెపి నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. గత ఆరేళ్ల నుంచి మూతపడ్డ టిటిడి కళ్యాణ మండపం ఎట్టకేలకు పునః ప్రారంభానికి నోచుకోవడం శుభ పరిణామం అని తెలిపారు. గత జులై నెలలో టిటిడి పాలక మండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డిని కలిసి అసంపూర్తిగా నిలిచిన పనులు పూర్తి చేసి, కళ్యాణ మండపాన్ని పునః ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. దీనిపై టిటిడి అధికారులు ఆ పనులను పూర్తి చేసి వినియోగంలోకి తేవాడం సంతోషకరమన్నారు. వివాహాది శుభకార్యాల కోసం అధికారిక వెబ్సైట్లో వివరాలు పొందుపరిచారని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డి, పాలక మండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డిని ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ చొరవతోనే ఇది సాధ్య పడిందని, గత వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యంతో మూతపడిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈశ్వర్ రెడ్డి, శివకృష్ణ, రవి, లక్షుమయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బద్వేల్ మండలము సగిలేరు నది పరివారిక ప్రాంతమును పరిశీలన

### డాక్టర్ జి. రాజేష్ కుమార్

**బద్వేల్ రూరల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మండలం తోట్టి గారి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పుటాయిపల్లె గొడుగునూరు అబ్బుసాహెబ్ పేట సైక్లోన్ రిలీఫ్ విలేజ్ గ్రామాలను ఏర్పాటుచేసిన వైద్య శిబిరాలను సందర్శించడమైనది. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ జి.రాజేష్ కుమార్ మాట్లాడుతూ మొంథా తుఫాన్ తీవ్రంగా ఉన్నందువలన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు బద్వేల్ మండలం నందు రిలీఫ్ గ్రామాల్లో నందు వైద్య శిబిరము ఏర్పాటు చేసి 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండి తీవ్రమైన వర్షాల వలన నీరు కలుస్తాము, వాంతులు విరోచనాలు టైఫాయిడ్ జ్వరాలు వచ్చే దానికి అవకాశం ఉన్నది అదే విధంగా నీళ్లు నిలువ ఉండటం వలన దోమలు తీవ్రంగా పెరిగి మలేరియా డెంగ్యూ జ్వరాలు రావోస్తును కావున ముందు జాగ్రత్త కోసం విలేజి హెల్త్ క్లినిక్ నందు ప్రభుత్వము నిర్ణయించినటువంటి రిలీఫ్ సెంటర్ నందు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఈ వైద్య శిబిరము నందు క్లోరిన్ మాత్రలు జ్వరాలకు సంబంధించినటువంటి మాత్రలు నొప్పి మాత్రలు యాంటీ స్నేక్ వినం మరియు డాగ్ బిట్ వినం ఇతర వ్యాక్సిన్లు కూడా అందుబాటులో ఉండును కావునప్రజలకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు రాకుండా సిబ్బందిని అప్రమత్తం ఉండాలని తెలియజేయడమైనది అదేవిధంగా ప్రజలు వైద్య శిబిరానికి వెళ్లి సిబ్బంది చెప్పిన ఆరోగ్య సూత్రాలు పాటించవలనని, ముఖ్యముగా గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలు 60 సంవత్సరాల పైబడిన వృద్ధులు ముందు జాగ్రత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రము మరియు కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం కు తరలించవలసిన 108 104 102 వాహనాలను



ఉపయోగించుకొని హాస్పిటల్కు వెళ్ళవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నమైనది, ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య మాట్లాడుతూ మాంథా తుఫాన్ వలన గ్రామంలో నీటి నిలువలు ఎక్కువగా ఉండి దోమలు తీవ్రంగా పెరిగి దోమలు కుట్టడం వలన మలేరియా డెంగు జ్వరాలు రావడం పైప్ లైన్ లో ఎక్కడైనా డ్యామేజీ జరిగితే నీరు కలుస్తామైతే వాంతులు విరేచనాలు కామెర్లు టైఫాయిడ్ జ్వరము ప్రభులే అవకాశం ఉన్నందువలన ప్రతి ఒక్కరు అప్రత మొత్తం గా ఉండి ఆరోగ్య విద్య ద్వారా ప్రజలకు వేడివేడి ఆహారం తీసుకోమని పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వ్యక్తిగత పరిశుభ్రత పాటించవలనని ప్రజలను అప్రమత్తం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సిబ్బందికి తెలియజేయడమైనది .ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జె వినయ్ కుమార్ డాక్టర్ సౌమ్య హెల్త్ అసిస్టెంట్ వి జనార్దన్ రావు శ్రీరాములయ్య మరియు ఏఎన్ ఎంస్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ఆశా కార్యకర్తలు పాల్గొనడం అయినది.

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ పార్టీ కోటి సంతకాల సేకరణలో భాగంగా మంగళవారంమాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి,వై సి పి శ్రేణుల ఆధ్వర్యంలో పైడిపాలెంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగంగా సింహాద్రిపురం మండలం పైడిపాలెం గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రజల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభించింది. ఇంటింటికి వెళ్లి సంతకాల సేకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అబ్జర్వర్ గా జిల్లా కార్యదర్శి సాకం నీలవర్ధన్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, సర్పంచ్ శివారెడ్డి, మైనారిటీ నాయకులు బషీర్, సురేష్ సోషల్ మీడియా బిలాల్, గ్రామ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వంక ప్రాంతాన్ని పరిశీలించిన సీ.ఐ. చల్లని దొర



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన పెండ్లిమర్రి కి సమీపంలో ఉన్న సొద్దల వంకను సీ.ఐ.చల్లని దొర పరిశీలించడం జరిగింది.. అలాగే వంకకు అతి సమీపంలో ఉన్న సమైక్య నగర్ కాలనీలోని ప్రజలతో మాట్లాడుతూ,ప్రస్తుత పరిస్థితులలో అందరూ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

### వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రెద్యం వెంకటసుబ్బారెడ్డి



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసే నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం నియోజకవర్గ పరిశీలకుడు రెద్యం వెంకటసుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి,నియోజకవర్గ ఇన్‌చార్జి పి.నరేన్ రామాంజులరెడ్డి ఆదేశాల ప్రకారం మండలంలోని రాచిన్నాయపల్లె,చెన్నూరు 14వ వార్డులో వైసీపీ నేతల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని రాచిన్నాయపల్లి సర్పంచ్ సొంటం నారాయణరెడ్డి,ఉప సర్పంచ్ దుత్తలూరు నాగరాజు, వైసీపీ నాయకులు సొంటం హరి నారాయణ రెడ్డి,మోపూరి రమేష్ రెడ్డి,సిద్ధవటం వెంకటసుబ్బారెడ్డి,చెన్నూరులో మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ చంద్రఓబుల్ రెడ్డి (చిన్న బాబు) ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రెద్యం వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని వైద్య,విద్యా రంగాలను ప్రైవేట్ సంస్థల హస్తగతం చేయాలనే ఉద్దేశ్యంతో ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను అప్పగించేందుకు ప్రయత్నిస్తోందని తీవ్రంగా విమర్శించారు .వైద్య విద్య పేద,మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం తక్షణం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో మండల కన్వీనర్ జి.ఎన్.భాస్కర్ రెడ్డి,ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, స్థానిక వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రిమ్స్ లో కార్మికులను వేధించడం అన్యాయం రవిశంకర్ రెడ్డి ఆగ్రహం

### ఆసుపత్రి బయట కార్మికుల ఆందోళన



**కడప రిమ్స్ మేజర్‌న్యూస్ :** కడప రిమ్స్‌లో పనిచేస్తున్న కార్మికుల పై జరుగుతున్న వేధింపులు,అన్యాయాలను తక్షణమే నిలిపివేయాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ (ఆర్‌సిపి) రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం రిమ్స్ ఐపీ పరిధిలో కార్మికులతో కలిసి ఆందోళన చేపట్టిన ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టర్ మారినప్పుడల్లా కార్మికులను చదువు వయస్సు పేరుతో వేధించడం తీవ్ర అన్యాయమన్నారు. దశాబ్దాలుగా విధుల్లో కొనసాగుతున్న కార్మికులను ఒక్కసారిగా తొలగించే అధికారం కాంట్రాక్టర్‌కి లేదని స్పష్టం చేశారు.చెత్త ఊడ్చే వంటి తక్కువ వేతన పనులు చేసే కార్మికులను చదువుల పేరుతో వేధించడం హేయమైన చర్యగా ఆయన పేర్కొన్నారు.కార్మిక చట్టాల ప్రకారం వేతనాలు వారాంతపు సెలవులు ఇవ్వడం తప్పనిసరి అని గుర్తు చేస్తూ కొత్త కాంట్రాక్టర్ తన సొంత చట్టాలు అమలు చేయడం అన్యాయమని విమర్శించారు.ఆర్‌ఎంఓ కార్మికులను విధుల్లోకి రావాలని కోరగా కాంట్రాక్టర్ ప్రతినిధులు అడ్డుకోవడం తప్పని అన్నారు.రిమ్స్‌లో ఎవరినైనా అన్యాయంగా తొలగిస్తే రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ మౌనం వహించదని హెచ్చరించారు.భవిష్యత్తులో కార్మికుల హక్కుల కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు ప్రారంభిస్తామని రవిశంకర్ రెడ్డి ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మడగలం ప్రసాద్, విజయ్‌కుమార్‌తో పాటు రిమ్స్‌లో పనిచేస్తున్న అనేకమంది కార్మికులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ స్వచ్ఛందంగా సంతకాల సేకరణ



**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** పులివెందుల మండల పరిధిలోని ఎర్రబల్లి గ్రామపంచాయతీలోని హరిజనవాడ గ్రామంలో మెడికల్ కాలేజీని పి పి పి ( ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ) విధానానికి వ్యతిరేకంలో భాగంగా మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ స్వచ్ఛందంగా సంతకాల సేకరణ పులివెందుల మండల కన్వీనర్ అజ్జుగుట్టు భాస్కర్ రెడ్డి, తుమ్మలపల్లి హేమంత్ రెడ్డి, గ్రామ నాయకుడు కొమ్మా రామలేశ్వర్ రెడ్డి, తుమ్మల పల్లె గ్రామ నాయకుడు తుమ్మల హేమంత్ రెడ్డి, కొమ్మ ఉమా మహేష్ రెడ్డి,ఏ వన్ కాంట్రాక్టర్ పాపయ్య యాదవ్, కొత్తపల్లి గ్రామ నాయకులు గంగిరెడ్డి బాల ఓబుల్ రెడ్డి , పులివెందుల వైఎస్ఆర్సిపి ఎంపీపీ ఖాదర్బాదర వరలక్ష్మి, ఎర్రబల్లె గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్లూరు మౌనిక, ఓబులేష్ మొదలగు నాయకులు నాయకుల ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడుతూ జగనన్న పాలనలో మెడికల్ కాలేజీ యొక్క ఆవశ్యతను, అవసరాన్ని గుర్తించి రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీ లను తీసుకురావడం జరిగింది. జగనన్న యొక్క పాలనలో బీద మధ్యతరగతి ప్రజలకు న్యాయం జరగడం ఇష్టం లేని కూటమి ప్రభుత్వం కక్ష సాధింపులో భాగంగా మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణకు రంగాన్ని సిద్ధం చేశారు. ప్రైవేటీకరణ చేయడం వలన ప్రజలకు చాలా ఇబ్బంది ఏర్పడుతుందని జగనన్న ఈ పీపీపీ విధానాన్ని వ్యతిరేకించడంలో భాగంగా కోటి సంతకాల సేకరణను స్వచ్ఛందంగా ప్రజలు చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపల్లెలో మట్టిమిద్దే కూలే స్థితిలో ఉండగా కులాయిరెడ్డి ఇంటిని ఖాళీ చేయించిన పోలీసులు





**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని నారాయణ పల్లె గ్రామంలో కుళాయిరెడ్డి అనే వ్యక్తి ఇల్లు మట్టి మిద్దె కూలిపోయే స్థితిలో ఉండగా, గ్రామస్తులు ఎంత చెప్పినా కులాయిరెడ్డి వినలేదని, మంగళవారం గ్రామస్తులు పోలీసు వారికి తెలియజేయడంతో వెంటనే ఏఎస్ఐ సుబ్బయ్య పోలీసులతో కలిసి వెళ్లి కులాయిరెడ్డికి చెప్పి ఇండ్లు ఖాళీ చేయించి, ఇంటిలోని సామానులను రామాలయంలో చేర్చడం జరిగినది. మండలంలో ఎవరైనా మట్టిమిద్దె లలో కూలిపోయే స్థితిలో ఉంటే ఉండకూడదని పోలీసులు వారు తెలియజేశారు. నారాయణపల్లి గ్రామస్తులు పోలీస్ వారిని అభినందించారు.

# మొంథా తుఫాన్ గురించి ప్రజలను అప్రమత్తం చేస్తూ సూచనలు ఇస్తున్న సచివాలయ సిబ్బంది





**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలం తహసీల్దార్ మధుర వాణి మరియు ఎంపీడీఓ మహబూబ్ బీ ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది గ్రామాలలో తిరుగుతూ మొంథా తుపాన్ నేపథ్యంలో ప్రజలకు సూచనలు చేస్తూ, ఎటువంటి సంఘటనలు జరగకుండా అప్రమత్తం చేశారు.ఎగువ తంబళ్లపల్లి పంచాయతీ లో మట్టి మిద్దెలు కల్గిన వారికి జాగ్రత్తలు చెప్పి, సురక్షిత ప్రాంతంలో ఉండాలని సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ సిద్దేశ్వర రెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ మంత్రు నాయక్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ యశ్వంత్ సాయి, డిజిటల్ అసిస్టెంట్ రాహుల్ తదితరులు కోరడమైనది. అదేవిదంగా సింగరాయపల్లె గ్రామం లో డాక్టర్ శైలజ, సచివాలయ హెల్త్ సిబ్బంది షాహిన్ ఆశ ఓ సుమతి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించి మందులు పంపిణీ చేసారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి -ఎంపీడీవో వెంకటరమణయ్య



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాన్ నేపథ్యంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో వెంకటరమణయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పి. వెంకటాపురం గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పాత మిద్దెలో నివసించే వారికి తగు జాగ్రత్తలు సూచనలు అందించారు. వాగులు వంకలు, నది వద్దకు ప్రజలు ఎవరు వెళ్ళవద్దని సూచించారు. అత్యవసరమైతేనే బయటకు రావాలన్నారు. అధికారులు సూచించిన వెంటనే సురక్షితమైన ప్రదేశాలకు వెళ్లాలని అన్నారు. ప్రజలను అప్రమత్తం చేస్తూ తగు జాగ్రత్తలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గ్రామ ప్రజలందరూ తప్పకుండా జాగ్రత్తగా ఉండాలని ఏవైనా సంఘటనలు చోటు చేసుకుంటే గ్రామ సచివాలయం లోని కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారని అక్కడ సంప్రదించాలని ఆయన తెలియజేశారు.

## మొంథా తుఫాన్ కారణంగా యాచకులకు మరియు పేదవారికి భోజన ప్యాకెట్లు పంపిణీ



**కమలాపురం మేజర్‌న్యూస్ :** కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని మన ఊరు సేవాసమితి మరియు మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మొంథా తుఫాన్ కారణంగా యాచకులకు మరియు పేదవారికి భోజన ప్యాకెట్లు అధ్యక్షులు శీలం శ్రీనివాసులు జూటూరు విజయ్ కుమార్ చేతులు మీదుగా అందజేయడం జరిగింది.. అధ్యక్షులు మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా యాచకులు మరియు పేదవారు భోజనం లేక ఇబ్బంది పడుతున్న వారికి స్వచ్ఛంద సేవా సంస్థల తరుపున ఈరోజు భోజనాలు పంపిణీ చేయడం జరిగింది.. అలాగే కమలాపురం పరిసర ప్రాంతాలలో ఎవరైనా తుఫాన్ కారణంగా తినడానికి తిండి లేక ఇబ్బంది పడుతున్నట్లు మీరు గమనించినట్లయితే ఈ నంబర్ లకు 7075251267 9160531138 కి తెలియజేయండి.. మనకు చేతనైనంత సహాయ సహకారాలు అందిగలము.. అలాగే మాకు సహరించినవంటి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో సభ్యులు శాంతయ్య, సునీలు, తదితరులు పాల్గొన్నారు..

# కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి విశేష స్పందన

### - మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకోండి! - ప్రజా ఉద్యమాన్ని విజయవంతం చేయండి - వైసిపి శ్రేణులకు పిలుపు!



**పులివెందుల మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కడప జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి పిలుపు మేరకు రచ్చబండ" కార్యక్రమం మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటిసంతకాల సేకరణ పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 23 వ వార్డు నందు మంగళవారం బండల మురళి ఆధ్వర్యంలో వైయస్ మనోహర్ రెడ్డి, అధ్యక్షతన చైర్మన్ ప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్లపల్లి కిషోర్ ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వైస్ చైర్మన్ హఫీజ్, మరియు వైసీపీ శ్రేణుల ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీలు పీపీపీ పద్ధతి లో నిర్వహించడాన్ని నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి వార్డు ప్రజ లతో ముఖాముఖిత మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం స్థాపించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయాలనే కూటమి ప్రభుత్వం నిర్ణ యాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని వైఎస్ఆర్సిపి ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రజా సంక్షేమ పథకాలు కొనసాగేలా చూడాలని, ప్రజా ఉద్యమానికి తగిలి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కోళ్ల భాస్కర్, సోపాల వీర, కో ఆప్షన్ చంద్రమౌళి, దేవస్థానం చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, కౌన్సిలర్ పురుషోత్తం, చంద్ర, దశరథ, రత్నం ఓ రసూల్, చంద్రమౌళి ఇతర వైకాపా నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక వైద్య చికిత్సలతో బ్లడ్ క్యాన్సర్ నయం

## హెమటాలజిస్ట్,బిఎండి ఫిజిషియన్ డా.గణేష్ జైషెట్వార్

**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** అత్యంత ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారాలను నోబెల్ జ్యూరీ ప్రకటిస్తోంది..వైద్య విభాగానికి సంబంధించి నోబెల్ పురస్కారాలు ముగ్గురు శాస్త్రవేత్తలకు రావడం సంతోషకరమని హైదరాబాద్ యశోద హాస్పిటల్స్ కు చెందిన ప్రముఖ సీనియర్ హెమటాలజిస్ట్,బోన్ మారో ట్రాన్స్ ప్లాంట్ ఫిజీషియన్ డాక్టర్ గణేష్ జైషెట్వార్ అన్నారు. మంగళవారం కడప నగరంలోని ఎర్రముక్కపల్లి లో ఉన్న హైదరాబాద్ యశోద హాస్పిటల్స్ సమాచార కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య శాస్త్రంలో చేసిన విశేష కృషికి గాను ప్రముఖ శాస్త్రవేత్తలు.. మేరీ ఇ.బ్రున్‌కో, ఫ్రెడ్ రామ్స్‌డెల్, షిమన్ సకాగుచీకి ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారం లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.రోగనిరోధక వ్యవస్థను ఎలా అదుపులో ఉంచుతారనే దానిపై పరిశోధన చేసినందుకు వారు వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతిని గెలుచుకున్నారని తెలిపారు. క్యాన్సర్ వ్యాధిలో అనేక రకాలు ఉన్నాయన్నారు.అందులో రక్తంలో క్యాన్సర్లు మూడు రకాలు అని చెప్పారు.వాటిలో ల్యుకేమియా, లింఫోమా, మైలోమా అని తెలిపారు. మొదటి రెండు పిల్లలు, పెద్దలకు వస్తే, మైలోమా పెద్దవాళ్లలోనే ఎక్కువగా కనిపిస్తుంది. ల్యుకేమియా రెండు రకాలు. అక్యూట్ లింఫోబ్లాస్టిక్ ల్యుకేమియా (ఎఎల్ఎల్) 10 ఏళ్లలోపు వాళ్లకు సాధారణంగా వస్తుందన్నారు.కీమో వల్ల 90 శాతం,10 శాతం బిఎంటి వల్ల తగ్గుతుంది. ఎఎల్ఎల్ ఉన్నప్పుడు లింఫ్ గ్రంథులన్నీ వాచిపోతాయి. ఎముకల నొప్పులు, అలసట, హిమోగ్లోబిన్ తగ్గడం, బరువు తగ్గడం, చెమట, జ్వరం ఉంటాయి. అక్యూట్ మైలాయిడ్ ల్యుకేమియా (ఎఎంఎల్) ఉన్నవాళ్లలో 70 శాతం పిల్లలకు బిఎంటి అవసరం. కీమో వల్ల 30 శాతం తగ్గితే, 70 శాతం బిఎంటి వల్ల తగ్గుతుంది.మైలోమా పెద్ద వయసువాళ్లలో ఎక్కువ. ప్లాస్మా కణాల్లో వచ్చే వ్యాధి. దీనివల్ల ఎముకలు డ్యామేజీ అవుతాయి. బోన్‌మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ లోలోపం ఉన్న బోన్ మ్యారో నుంచి కణాల ఉత్పత్తిలో




తేడాలు వస్తాయి. బిఎంటి చేసేటప్పుడు ముందు హై డోస్ కీమోథెరపీ ద్వారా బోన్‌మ్యారోని డ్యామేజి చేస్తారు. తరువాత స్టెమ్ సెల్స్ ఎక్కిస్తారు. ఇవి ఆరోగ్యకరమైన రక్తాన్ని తయారుచేస్తాయి. బిఎంటి తరువాత ఇన్‌ఫెక్షన్లు రాకుండా జాగ్రత్తపడాలి.వేడి వేడి ఆహారం తీసుకోవాలి. బాయిల్ చేసిన నీళ్లే తాగాలి. లైంగిక కలయిక వద్దని,డాక్టర్ ఫాలోఅప్‌కి వెళ్లాలన్నారు.కిడ్నీ, లివర్ లాగా బోన్ మ్యారో అంటే ఎముక తీసుకుంటారని భయపడుతారు. కాని కేవలం మూలకణాలను రక్తం నుంచి తీసుకుంటారు. మిగిలిన కణాలు తిరిగి డోనర్‌కే వెళ్లిపోతాయని వివరించారు. హైదరాబాదులోని యశోద హాస్పిటల్స్ లో అత్యాధునిక వైద్య చికిత్సలు అందిస్తున్నామని ఉమ్మడి కడప జిల్లా ప్రజలు వివరాలకు 9908808085 అనే నెంబర్‌ను సంప్రదించాలని వారు కోరారు

# పన్నులు ఘనం పనులు శూన్యం

**చెన్నారెడ్డి కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనలో అధికార యంత్రాంగ విఫలం**

**సమస్యల పరిష్కారానికి తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూగుట్ల మధు హామీ**





**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని చెన్నారెడ్డి కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని పన్నులు మాత్రం ఘనంగా స్వీకరిస్తూనే పనులలో అలసత్వంతో ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. పులివెందుల మున్సిపాలిటీలోని చెన్నారెడ్డి కాలనీ మౌన స్వామి గుడి దగ్గర నివసిస్తున్న 200 కుటుంబాలు అక్కడ డ్రైనేజీ మరియు సిసి రోడ్లు కానీ లేకపోవడంతో వర్షాలు వచ్చిన సమయంలో చాలా ఇబ్బందులకు మరియు ప్రమాదాలకు గురవుతున్నారని తెలియజేశారు. ఈ ప్రాంత సమస్యలను మున్సిపల్ కమిషనర్ మరియు టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూగుట్ల మధుసూదన్ రెడ్డి లకు దృష్టికి తీసుకెళ్లగా వారు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరలోనే 15వ ఆర్థిక సంఘం నిధులతో టెండర్లను మరియు ఎంపీ నిధులతో అదేవిధంగా పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి ప్రభుత్వానికి ప్రత్యేకంగా విన్నవించి ఈ ప్రాంత సమస్యలను పరిష్కరించేందుకు అత్యంత ప్రాధాన్యతనిస్తామని మధు పేర్కొన్నారు. గతంలో కూడా ఈ ప్రాంతానికి సంబంధించి అభివృద్ధి పనుల కోసం టెండర్లు పిలువగా ఎన్నికల ముందు కావడంతో బిల్లులు సకాలంలో రావన్న ఆలోచనలతో కాంట్రాక్టర్లు ముందుకు రాలేదని ఏదైతేనేమి రానున్న కాలంలో అందరి సహాయ సహకారాలతో ఈ ప్రాంత సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు.

# ఆధ్యాత్మిక గీతాలు శ్లోకాలపై శిక్షణ



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం గ్రామం బైపాస్ రోడ్డు నందు గంగమ్మ ఆలయం ఆవరణంలో ఆధ్యాత్మిక గీతాలు శ్లోకాల పై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఏడవ వారం మాస్టర్ సునీత ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు భగవ ంతుని శ్లోకాలు ఆధ్యాత్మిక గీతాల పై శిక్షణ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాలు ప్రతి రెండవ శనివారం ఆదివారం సెలవు రోజులలో సాయంకాలం నాలుగు గంటల నుండి ఐదు గంటల వరకు శిక్షణ తరగతులు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో యాగంటి బాలకృష్ణారెడ్డి , విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### మొంథ తుఫాన్ అవసరమైన ప్రాంతాల్లో ముందస్తు సహాయ చర్యలు చేపట్టాలి సిపిఐ మండల కార్యదర్శి జి సునీల్



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలం లో మొంత తుఫాన్ ప్రభావం వలన చెఱువు లు, కుంటలు, వాగులు వంకలు, నీటి ప్రవాహం పెరుగుతున్నాయని ,ఈనెల 28 29 తేదీల్లో దూసుకొస్తున్న మొంథ తుఫాన్ కాకినాడ తదితర తీరప్రాంతాల్లో తీరం దాటి అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని , గ్రామీణ ప్రాం తాల్లో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యమైన అవసరం ఉంటే తప్ప, ఏ ఒక్కరు ఇంటి నుండి భయటకురావద్దని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పోకుండా చూడాలని, త్రాగునీరు సమస్య రాకుండా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండాచూడాలని, ప్రజలకు ఇబ్బ ందులు జరగకుండా అధికారులు అప్రమత్తమై ఏఏ ప్రాంతాలలో అవస రమైతే ఆయా ప్రాంతాలలో అధికారులు జాగ్రత్తలు తీసుకొని ప్రజల అవస రాలు తీర్చాలని, లోతట్టు ప్రాంతాలలో అధికారులు పర్యటించి వెంటనే సహాయక చర్యలు చేపట్టి ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూడా లని, సిపిఐ మండల కార్యదర్శి గుడిమే సునీల్ అన్నారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన శ్రీ చైతన్య విద్యార్థి కాసుల టోనీ




**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఈనెల 25వ తేదీన కడప నగరంలోని మాంటిసోరి జగతి ఇంటర్నేషనల్ స్కూల్ గ్రౌండ్స్ నందు జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్ 14 అండర్ 17 బాల బాలికల వాలీబాల్ పోటీలలో టోనీ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీకి ఎంపికయ్యాడు. టోనీ పులివెందులలోని శ్రీ చైతన్య పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్నాడు. కాసుల టోనీ జోనాథన్ అండర్17 రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీ లకు ఎంపిక అయినందుకు అయినందుకు పాఠశాల ప్రిన్సిపల్ ఓబయ్య , ఏజీఎం రమణయ్య ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన టోనీ ఈనెల 31వ తేదీ నుండి నవంబర్ రెండు వరకు తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నగరంలో జరగబోవు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటున్నట్లు తెలిపారు.

# బుగ్గ వంక డ్యామును పరిశీలించిన కమిషనర్



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి మంగళవారం తుఫాను కారణంగా బుగ్గవంక డ్యామ్ మరియు ఊటుకూరు చెరువు చెరువును పరిశీలించారు . ఊటుకూరు చెరువు నందు ఇరిగేషన్ డి వై.ఇఇ జగదీశ్, కార్పొరేషన్ ఇఇ విజయ్ కుమార్ రెడ్డి మరియు సంబంధిత అధికారులతో కమిషనర్ పరిశీలించారు. చెరువు లోని నీటి నిల్వ సామర్థ్యం చెరువుకి ఎక్కడైనా గండి పడటం లాంటి విషయాల గురించి అధికారులని అడిగి తెలుసుకున్నారు. చెరువుకు సమీపంలో నివసిస్తున్న వారికి అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. చెరువుకి అనుసంధానంగా ఉన్న కాలువలు త్వరగా శుభ్రం చేయించాలని నీటి పారే ఎందుకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని అధికారులకు తెలిపారు. అనంతరం కమీషనర్ కడప రెవెన్యూ డివిజనల్ అధికారి జాన్ ఇర్విన్ ,ఇంజనీర్లతో, డ్యామ్ కి సంబంధించిన అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ .చెరుకూరి శ్రీధర్ నిర్వహించిన బుగ్గవంక డ్యామ్ సందర్శనలో పాల్గొన్నారు.

# నది,చెరువు,వంకలను పరిశీలించిన అధికారులు



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాన్ ప్రభావంతో వచ్చే కొన్ని రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల అధికారులు సూచించారు.జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మంగళవారం మండల పరిధిలోని పెన్నా నది,కొండపేట చెరువు, శివాలపల్లి జింకల వంక ప్రాంతాలను మండల ప్రత్యేక అధికారి పరిమళ జ్యోతి,తహసీల్దార్ సరస్వతి,ఎంపీడీఓ కిరణ్ మోహన్ రావు,సీఐ కృష్ణా రెడ్డి,డిప్యూటీ ఎంపీడీఓ సురేష్ బాబు పర్యటించి పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నదులు, చెరువులు,వంకల వద్దకు ఎవరూ వెళ్లరాదని ప్రజలకు సూచి ంచారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని హెచ్చరించారు. అధికారుల సూచనలు అందిన వెంటనే ప్రజలు సురక్షిత ప్రదేశాలకు తరలిపోవాలి అని సూచించారు.ప్రజలను అప్రమత్తం చేస్తూ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులు, విఆర్‌ఓలు,విఆర్‌ఏలుకు సూచించారు.ఏవైనా సంఘటనలు చోటు చేసుకున్న వెంటనే మండల కంట్రోల్ రూమ్‌కి సమాచారం అందించాలని అధికారులు సూచించారు.అర్ ఐ నాగ సుబ్బారెడ్డి, విఆర్‌ఓ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ

**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని అంబకపల్లి గ్రామంలో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరియు కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో లింగాల మండల కన్వీనర్ బాబుల్ రెడ్డి, సార్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నాగేందర్ రెడ్డి,ఆధ్వర్యంలో అంబకపల్లి గ్రామ సర్పంచ్ భూషణ్ రెడ్డి, ఉప సర్పంచ్ వెంగల్ రెడ్డి, వారు ఆ గ్రామంలో కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు.

### లింగాల మండల కన్వీనర్ బాబుల్ రెడ్డి మాట్లాడుతూ

ప్రతి ఇంటింటికీ వెళ్లి ప్రజల నుండ సంతకాలు సేకరిస్తున్నారు.ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం, నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 10 నుంచి నవంబర్ 22 వరకు ఈ కార్యక్రమం జరగనున్నట్లు ఒక పోస్టర్ ద్వారా తెలిపారు.ప్రజా ఉద్యమం ప్రజల నుండి మద్దతు కోరుతోంది.ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల గళాన్ని వినిపించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం. అని ఆయన అన్నారు.

### రైతు సేవ అధ్యక్షులు సా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిచంద్రశేఖర్ రెడ్డి

ఆంధ్రప్రదేశ్ లోని ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా



వైఎస్ఆర్సీపీ పార్టీ చేపట్టిన ప్రజా ఉద్యమం. ఈ కార్యక్రమంలో భాగంగా, పార్టీ నాయకులు, కార్యకర్తలు లింగాల మండలంలో ప్రతిరోజు ఓ గ్రామంలో ప్రజల నుండి సంతకాలు సేకరిస్తున్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ, ప్రభుత్వం ఈ ప్రైవేటీకరణను రద్దు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అంబకపల్లె నాయకులు క్రిష్టిపాడు చెన్నకేశవరెడ్డి, క్రిష్టిపాటికి గంగిరెడ్డి, కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రేమాలయ వసతి గృహంలో అన్నదానం



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా వాస్తవ్యులు కీ.శే. కాలకూర కృష్ణమూర్తి వర్ధంతి సందర్భంగా వీరి సతీమణి పార్వతమ్మ, కుమారుడు శ్రావణ్, ప్రణీత్ కుమార్, వీరి కుటుంబ సభ్యులు కృష్ణమూర్తి ఆత్మకు శాంతి కలగాలని జ్ఞాపకార్థం గా నగరంలోని ప్రేమాలయ నిరాశ్రయుల నివాస వసతి గృహం నందు హిమ వర్షిణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం అందించారు. రుచికరమైన ఆహారాన్ని అందించినందుకు కృష్ణమూర్తి కుటుంబ సభ్యులకు వృద్ధులు నిరాశ్రయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ తండ్రి జ్ఞాపకార్థంగా అన్నదానం చేయడం తమకేంతో సంతోషంగా ఉందని వారు ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో హిమ వర్షిని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు గుండ్లకొండ విజయలక్ష్మి,ఆర్టీసీ కానిస్టేబుల్ గుండ్లకొండ రవి,పురుషోత్తం, వెంకట సురేష్ బాబు, ఎలక్ట్రిషన్ మధు తదితరులు పాల్గొన్నారు

## మహిళా బద్రత, లింగ వివక్షపై అవగాహన

### - ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె.దీప్తి



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** మహిళా బద్రత, లింగ వివక్ష, బాల్య వివాహాల నిషేధం, సిజనల్ వ్యాధులకు సంబంధించిన వివిధ అంశాలపై అవగాహన కల్పించినట్లు ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె.దీప్తి అన్నారు. మంగళవారం ఆయా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఆర్జియూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాల ద్వారా ప్రజల్లో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి, వివిధ అంశాలపై చైతన్య పరిచేందుకు కృషి చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందని, లింగ వివక్ష గురించి కూడా వివరించారు. దీంతో పాటు ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేశారు. ప్రస్తుతం సిజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు ఇంట్లో శుభ్రత, పరిసరాల పరిశు భ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డా.రవికుమార్, డా.రత్నకుమారి, కోనప్ప, గోవర్ధన్, సుబ్బరాయుడు, విద్యా వాలంటీర్లు పాల్గొన్నారు.

## ముంతా తుఫాన్ వల్ల ఇటుకలపాడులో కూలిపోయిన మట్టి మిద్దెలు

### సావిశెట్టిపల్లెలో ఏకధాటిగా కారుతున్న ఇందరమ్మ పక్క గృహాలు



**కాశి నాయన మేజర్‌న్యూస్ :** కాశి నాయన మండలంలోని ఇటుకుల పాడు గ్రామంలో ముంతా తుఫాన్ వల్ల, వచ్చిన వర్షానికి, కావలి సుబ్బమ్మ,w/o పిచ్చయ్య గారి మట్టిమిద్దె కూలిపోయింది. అలాగే అదే గ్రామంలోని, మల్లెమాల, రమణయ్య S/o నారాయణ మట్టి మిద్దె నుండి నీరు కారడంతో ఏ సమయంలో పడిపోతుందేమో అని భయాందోళనలో కుటుంబ సభ్యులు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక టిడిపి నాయకులు వేణుగోపాల్ రెడ్డి, బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి రితీష్ రెడ్డి కి తెలియజేయడంతో వెంటనే వారు స్పందించి తాసిల్దార్ కు ఫోన్ ద్వారా ఇటుకులపాడు కు వెళ్లాలని చెప్పగా వారి సిబ్బందితో కలిసి గ్రామాన్ని , పాడుబడిన మిద్దెను, ఇందిరమ్మ పక్కా గృహాలలో ఇచ్చిన కుటుంబాలు కారుతున్న వాటిని సందర్శించారు . వీరికి దగ్గరలో ఉన్న సచివాలయంలో షెల్టర్ ను ఏర్పాటు చేసి వారికి కావలసిన సౌకర్యాలను భోజన వసతులను ఏర్పాటు చేశామని తాసిల్దార్ వెంకటసుబ్బయ్య మరియు ఆర్ఐ అమర్నాథ్ రెడ్డి తెలిపారు . ఈ కార్యక్రమంలో సర్పంచి విజయ్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ మురళీధర్ రెడ్డి, విఆర్ఓ నరసింహులు, పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహానికి నివాళులర్పించిన పాలకొండు రాజశేఖర్ రెడ్డి



**అట్లూరు, మేజర్‌న్యూస్ :** అట్లూరు మండలం లోని కుంభగిరి ఎస్సీ కాలనీకి చెందిన మద్దూరు ఓబులమ్మ 80 సం. సోమవారం అనారోగ్యం కారణంగా చనిపోయింది వెంటనే సమాచారం తెలుసుకున్న అట్లూరు మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి మృతురాలి నివాసం దగ్గరకు వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాలతో నివాళులర్పించారు అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసానిచ్చారు అనంతరం 5000 రూపాయలు మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేశారు ఈ కార్యక్రమంలో పరశురాముడు, పెంచలయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ హెచ్చరికలను నిర్లక్ష్యం చేయవద్దు

### మండల స్పెషల్ ఆఫీసర్ రమాదేవి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** మెంతా తుఫాను ప్రభావం ఉధృతంగా ఉన్న నేపథ్యంలో వాతావరణ హెచ్చరికలను ప్రజలు నిర్లక్ష్యం చేయరాదని పులి వెందుల మండల స్పెషల్ ఆఫీసర్ రమాదేవి పేర్కొన్నారు. మెంతా తుఫాను ప్రభావ కారణంగా ఏర్పాటు పరిస్థితులను ప్రజలకు తెలియజేసేందుకు అధికార యంత్రాంగంతో ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజలను అప్రమత్తం చేసే చర్యలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు అవసరం లేకుండా బయటకు వెళ్లకూడదని, విద్యుత్ వైర్లు చెట్లు, పూలే ప్రమాదం ఉన్నందున జాగ్రత్తలు తీసుకోవాలని, స్థానిక అధికారులు అందించే సూచనలను పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిబ్బంది మరియు రెవెన్యూ సిబ్బంది తదితరులు.

## వై. వి. యు ను అత్యున్నత విద్యాసంస్థగా తీర్చిదిద్దాలి

### ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కే. మధు మూర్తి



**పెండ్లిమర్రి వై.వి.యు మేజర్‌న్యూస్ :** యోగివేమన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి (ఎ.పి.ఎస్.సి.హెచ్) చైర్మన్ ఆచార్య కె. మధు మూర్తిని మంగళవారం ఆయన ఛాంబర్ లో కలిశారు. వై వి యు ఉపకులపతిగా బాధ్యతలు తీసుకున్నాక తొలిసారిగా ఆచార్య రాజశేఖర్ విజయవాడలోని ఉన్నత విద్యా మండలి చైర్మన్ ను తొలిసారిగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ కు పుష్ప గుచ్చం అందజేసి విశ్వవిద్యాలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా మీరు ఇరువురి మధ్య యోగి వేమన విశ్వవిద్యాలయం వనరులు, అవసరాలు ప్రస్తావనకు వచ్చాయి. మీకున్న విద్యా పరిశోధన పరమైన అనుభవాలతో విశ్వ విద్యాలయాన్ని అత్యున్నత విద్యా సంస్థగా తీర్చిదిద్దాలని, ఎ.పి.ఎస్.సి.హెచ్ పూర్తిగా వెన్నంటి ఉంటుందని చైర్మన్ ఆచార్య మధు మూర్తి భరోసా ఇచ్చారు. అనంతరం ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్లు ప్రొఫెసర్ ఎస్. విజయ భాస్కరరావు, కె రత్న శైలామణి ని ,సెక్రటరీ బి. తిరుపతిరావు ను కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. వై.వి.యు సమగ్ర ప్రగతికి మీ చేయూత అవసరమని వీసీ ప్రస్తావించారు. విశ్వవిద్యాలయ ప్రగతిలో వారి సహకారం పై స్పష్టమైన హామీ ఇచ్చారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## -ఎంపీడీవో మహబూబ్



**కలసపాడు మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాన్ నేపథ్యంలో భారీ వర్షాలు కురు స్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో మహబూబ్ బీ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మామిళ్లపల్లె ముదిరెడ్డిపల్లె మహబూబ్నగర్ మహా నంది పల్లె గ్రామల లో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతు పాత మిద్దెలో నివసించే వారికి తగు జాగ్రత్తలు సూచనలు అందించారు. వాగులు వంకలు, నది వద్దకు ప్రజలు ఎవరు వెళ్ళవద్దని సూచించారు. అత్య వసరమైతేనే బయటకు రావాలన్నారు. అధికారులు సూచించిన వెంటనే సురక్షితమైన ప్రదేశాలకు వెళ్లాలని అన్నారు. ప్రజలను అప్రమత్తం చేస్తూ తగు జాగ్రత్తలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గ్రామ ప్రజలందరూ తప్పకుండా జాగ్రత్తగా ఉండాలని ఏవైనా సంఘటనలు చోటు చేసుకుంటే గ్రామ సచివాలయం లోని కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారని అక్కడ సంప్రదించాలని ఆమె తెలియజేశారు.

# భారీ వరద నీరు చేరికతో నిండిన చెన్నంపల్లి చెరువు

**అధికారులతో కలిసి సందర్శించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ**
**ముంపు గ్రామ ప్రజలకు అప్రమత్తత**
**ముంపు సంభవించే గ్రామాలను పునరావాసాలకు చేర్చాలని ఆదేశం**
**పునరావాసంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచన**



**బద్వేల్, మేజర్‌న్యూస్:** భారీ వరద నీరు చేరికతో నిండిన చెన్నంపల్లి చెరువు అధికారులతో కలిసి సందర్శించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ముంపు గ్రామ ప్రజలకు అప్రమత్తముగ ఉండాలని పునరావస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆమోసూచించారు.మొంథా తుఫాన్‌తో రాష్ట్రంలో భారీ వరదల వర్షాలతో బీభత్సం సృష్టిస్తుంది. బద్వేల్ నియోజకవర్గం లో కురిసిన వర్షంతో చెన్నంపల్లి చెరువుకు భారీగా వరద నీరు చేరుతుండడంతో బద్వేల్ మాజీ విజయమ్మ మంగళవారం నాడు ఇరిగేషన్ అధికారులు, బద్వేల్ ఎమ్మార్వోతో కలిసి చెన్నంపల్లి చెరువును పరిశీలించారు. అనంతరం విజయమ్మ మాట్లాడుతూ ఆకస్మికంగా కురిసిన వర్షంతో భారీ వరద నీరు చేరి చెన్నంపల్లి చెరువు ప్రమాద స్థాయికి నిండిందన్నారు. వరద నీరు ఇంకా అధికంగా చేరితే చెన్నంపల్లి చెరువు కింది గ్రామాలైన పంగవాండ్లపల్లి, తొట్టి గారిపల్లి, బోవిల్లవారిపల్లి, ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. అవసరమైతే గ్రామ సచివాలయాలను, ఇతర ప్రభుత్వ భవనాలను పునరావాస కేంద్రాలుగా ఏర్పాటు చేసి ప్రజలను అందులోకి తరలించాలని ప్రజలకు కావాల్సిన నిత్యవసర వస్తువులు అత్యవసర సేవలు ఎస్.బి.వి.ఆర్ ట్రస్టు నుండి అందిస్తామన్నారు. పునరావాస కేంద్రాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# తుఫాన్ నుండి పంటలను జాగ్రత్తగా కాపాడుకోండి

**వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి**



**ముద్దనూరు, మేజర్‌న్యూస్:** ఖరీఫ్ లోను అలాగే రబీలోనూ సాగు చేసిన పంటలను తుఫాన్ ప్రభావానికి గురి కాకుండా జాగ్రత్తగా కాపాడుకోవాలని ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన ముద్దనూరు మండలంలోని కే.తిమ్మాపురం గ్రామంలో వేసిన సెనగ, పత్తి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు తగు జాగ్రత్తలు, సలహాలు, సూచనలను అందించారు. మొంథా తుపాను ప్రభావ తీవ్రత ఎక్కువ ఉన్నందువల్ల రైతు సోదరులు ముందస్తు జాగ్రత్తలు,తగు చర్యలు పాటించాలని వివరించారు. ఇందులో భాగంగానే కె. తిమ్మాపురం గ్రామంలో సాగు చేసిన శనగ,ప్రత్తి, పంటలను గ్రామ రైతులతో కలసి పరిశీలించినట్లు తెలిపారు.రైతులు తమ పంట పొలాల్లో కోత కోసిన మొక్కజొన్న విత్తనాలు తడవకుండా టార్పాలిన్ పట్టలను కప్పి ఉంచుకోవాలని సూచించారు. అలాగే ఖరీఫ్‌లో సాగు చేసిన ప్రత్తి,కంది,పొలాల్లో మురుగు నీరు పోయే విధంగా కాలువలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. తుపాను ప్రభావం ఉండటం వలన కోతకు కొచ్చిన పంటలను కోయకుండా వాయిదా వేసుకోవాలని సూచించారు. రైతులు తమ పంట పొలాల్లో నీరు నిలువకుండా జాగ్రత్తలు పాటించాలి అని తెలిపారు. రభిలో సాగు చేసిన శనగ,మినుము,జొన్న పంట పొలాల్లో నీరు నిల్వకుండా చూడాలని తెలిపారు. తుపాను ప్రభావం తగ్గిన వెంటనే రసం పీల్చే పురుగుల ఉధృతి నివారణకు తగు చర్యలు పాటించాలన్నారు. తేమ ఆరిన వెంటనే 19 .19.19 అనే మందును 10 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలవి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నట్లు వివరించారు.

# మొంథా తుఫాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మండల రెవెన్యూ అధికారి రమాకుమారి**

**చాపాడు, మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాన్ ప్రభావంతో ఇంకా రెండు, మూడు రోజులపాటు మొంథా తుఫాన్ ప్రభావంతో వచ్చే కొన్ని భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చాపాడు మండల రెవిన్యూ అధికారి రమకుమారి సూచించారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మంగళవారం మండల పరిధిలోని కుందు,పెన్నా నది ప్రాంతాలను మండల ప్రత్యేక అధికారి పరిమళ జ్యోతి, తహసీల్దార్ రామకుమారి, ఎంపీడీఓ వీర కిషోర్ లు పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏమ్మార్వో మాట్లాడుతూ ప్రజలు ఎవరు నదులు, చెరువులు,వంకల వద్దకు వెళ్లరాదని సూచించారు.అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని హెచ్చరించారు. పాతమిద్దెలలో నివసిస్తున్న వారు ఎవరైనా ఉంటే వారి పరిధిలోని సచివాలయం కార్యదర్శులను సంప్రదించి వారు కల్పించిన పునరావాసంలో ఉండాలని సూచించారు. అనంతరం ప్రత్యేక అధికారితో కలిసి వెదురురు సచివాలయం సందర్శించి అక్కడ సచివాలయం సిబ్బందికి మరియు గ్రామ ప్రజలకు మెంథా తుపాన్ గురించి సలహాలు, సూచనలు అందించారు. అధికారుల సూచనలు అందిన వెంటనే ప్రజలు సురక్షిత ప్రదేశాలకు తరలిపోవాలని సూచించారు. ప్రజలను అప్రమత్తం



చేస్తూ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులు, విఆర్‌ఓలు,విఆర్‌ఏలు కు సూచించారు.ఏవైనా సంఘటనలు చోటు చేసుకున్న వెంటనే మండల కంట్రోల్ రూమ్‌కి సమాచారం అందించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వీర కిషోర్, గ్రామ ప్రజలు, విలేజ్ రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# భారీ వర్షం..కూలిన పాత మిద్దెలు



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు వైఎస్సార్ కడప జిల్లాలో విస్తృతంగా దెబ్బతీశాయి. ముఖ్యంగా ఖాజీపేట మండల పరిధిలోని పలు గ్రామాల్లో వర్షాల తీవ్రత కారణంగా కొన్నిచోట్ల మిద్దెలు కూలిపోయాయి.భూమయ్యపల్లె పంచాయతీ పరిధిలో రెండు మిద్దెలు, అప్పనపల్లి పంచాయతీలో ఒక మిద్దె కూలిపోయాయి. అదృష్టవశాత్తూ ఆ సమయంలో ఇళ్లలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. గ్రామస్థుల వివరాల ప్రకారం వర్షపు నీరు గోడలలోకి చొరబడి బలహీనపడి, మిద్దెలు ఒక్కసారిగా కూలిపోయాయని తెలిపారు.సమాచారం అందుకున్న రెవెన్యూ అధికారులు వెంటనే సంఘటనా స్థలాలను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. నష్టపరిహారం వివరాలను సేకరించి పై అధికారులకు నివేదిక పంపిస్తామన్నారు. వర్షాలు ఇంకా కొనసాగుతున్న దృష్ట్యా, లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వేంపల్లె సీఐ టి.నరసింహులు**
**నది తీరాన వెళ్లకుండా జాగ్రత్త చర్యలు**



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** మొంథా తుపాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వేంపల్లె సీఐ టి.నరసింహులు హెచ్చరించారు. మంగళవారం ఆయన తన సిబ్బందితో కలిసి వాగులు, వంకలు, పాపాగ్ని నది ప్రాంతాలను పర్యవేక్షించారు. అనంతరం నదిలోకి వెళ్లకుండా ఎర్ర జెండాలు, సూచిక బోర్డును ఏర్పాటు చేశారు. అలాగే అయ్యప్ప స్వామి మాలాధారణ చేసిన వారికి పలు జాగ్రత్తలు, సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, వెలిగల్లు జలాశయం నుంచి పెద్ద ఎత్తున నీటిని దిగువకు విడుదల చేశారన్నారు. పాపాగ్ని నది తీర ప్రాంతంలో ఎవరూ వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఇంటి నుంచి బయటకు రాకుండా ఉండడమే సురక్షితమని తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికతో పాటు ఆరోగ్యం పట్ల కూడా జాగ్రత్త వహించాలని సూచించారు. ఎద్దైనా అత్యవసర సహాయం కోసం పోలిసులకు సమాచారం అందించాలని, ప్రజల రక్షణ, బధ్రతకు పోలిస్ వ్యవస్థ ఎల్లవేళలా ముందుంటుందని విజ్ఞప్తి చేశారు.

# తుఫాన్ ప్రభావ ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎమ్మార్వో భాస్కర్ రాజు**



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ నాగల చెరువు అగ్రహారం సమీపంలో నేషనల్ హైవే నూతనంగా నిర్మించిన పనులు జరుగుతుండగా చెరువును పూడ్చిన ఎన్ హెచ్ అధికారులు. తుఫాను ప్రభావితంతో గ్రామాలలోకి వర్షపు నీరు వెళ్లకుండా చెరువులోకి వచ్చేందుకు హైవే రోడ్డు వర్క్ చేస్తున్న చేసిన అధికారుల సహాయంతో జెసిబి సహాయంతో కాలువలకు అడ్డంగా ఉన్న మట్టిని తీయించిన బద్వేల్ తాసిల్దార్ ఉదయ భాస్కర్ రాజు. బద్వేలు మండల పరిధిలో ఎక్కడైనా ఏదైనా తుఫాన్ ప్రభావితంతో గ్రామాలలో ఎటువంటి ఇబ్బందులు జరిగిన సహాయక చర్యల కోసం ప్రజలకు 24 గంటలు రెవెన్యూ అధికారులు మరియు సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలియజేసిన రెవెన్యూ అధికారి భాస్కర్ రాజు. జిల్లా కలెక్టర్ మరియు జేసీ అతిథి సింగ్ తెలియజేసిన టోల్ ఫ్రీ నెంబర్లు ప్రజలకు అందుబాటులో వుంటాయని బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ ప్రజలకు తెలిపారు .చెరువులో చాపలు పడుతున్న కొంతమంది వ్యక్తులను మరియు చిన్నారులను పిలిచి వర్ష ప్రభావితం ఎక్కువగా ఉన్న సమయంలో చాపల వేటకు మరియు చెరువుల వద్దకు కుంటల వద్దకు వెళ్లకూడదని కొన్ని సూచనలు చేశారు.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
గత 19 సంవత్సరాలుగా దిగ్విజయంగా నడుపబడుతున్న
నేటి దినపత్రిక సూర్యకు
విలేకరులు కావలెను.
కడప జిల్లా : జమ్మలమడుగు, పెద్దముడియం, మైలవరం, తొండూరు, చక్రాయపేట, వి.ఎన్.పల్లి, గోపవరం
సంప్రదించాల్సిన నెంబర్లు :
9985763242, 8885763242,

# రాష్ట్రంలో ప్రజా సమస్యలపై ఉద్యమాలను ఉధృతం చేస్తాం . ఈశ్వరయ్య

## అభినందన సభను ఘనంగా నిర్వహించిన సిపిఐ నాయకులు

**కడప సిటీ మేజర్‌న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం హరిత ఫంక్షన్ హాల్ లో నూతన రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన మొదటిసారిగా కడప జిల్లా పర్యటన వచ్చిన సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అధ్యక్షతన అభినందన సభ ఘనంగా నిర్వహించారు. ఈ అభినందన సభకు జిల్లాలోని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తులసి రెడ్డి టిడిపి రాష్ట్ర కార్యదర్శి హరి ప్రసాద్ గోవర్ధన్ రెడ్డి వైసీపీ బీసీ విభాగం అధ్యక్షులు బంగారు నాగయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ రామ్మోహన్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ కడప జిల్లా వాసి ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషిస్తున్న గుజ్జుల ఈశ్వరయ్య రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక కావడం కడప జిల్లాకే గర్వకారణమని వారు తెలిపారు విద్యార్థి సంఘం నుంచి యువజన సంఘం రైతు రంగం నుంచి రాష్ట్రస్థాయికి ఎదిగిన వ్యక్తిని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి సమస్యలు పరిష్కారం కోసం శ్రీకారం చుట్టిన ఈశ్వరయ్య కు మరిన్ని ఉన్నత పదవులు రావాలని వారు కోరారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలు తీవ్ర రూపం అవుతున్నాయని వాటిని ఐక్యంగా మిగతా కలిసొచ్చే వామపక్ష పార్టీలను ప్రజాసంఘాలను కలుపుకొని వామపక్ష పార్టీలను ప్రజాసంఘాలను కలుపుకొని ఆందోళన పోరాటాలకు శ్రీకారం చుట్టాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన మాట్లాడుతూ నాకు చిన్నతనం నుండే పోరాట పట్టిమ ఉద్యమాల వైపు విద్యార్థి సంఘం నుంచే ఉద్యమాల వైపు ఆకర్షితునయ్యానని రాష్ట్రంలో తాడిత పీడిత కార్మిక కశ్యక అట్టడుగు సామాన్య పేద ప్రజల పరిష్కారం కోసం వారికి అండగా ఉంటానని కేంద్ర నాయకత్వం నా మీద పెట్టిన



నమ్మకాన్ని ఉమ్ము చేయనని హామీ ఇస్తున్నానని తెలిపారు అదే విధంగా రాష్ట్రంలో దేశంలో కలిసొచ్చే వామపక్ష పార్టీలను ప్రజాసంఘాలను కలుపుకొని సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఆందోళన పోరాటాలకు శ్రీకారం చుడతానని హామీ ఇస్తున్నానని తెలిపారు. రాయలసీమ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం నిధులు నికరజలాలు కోసం రాష్ట్రస్థాయిలో మంత్రులు అధికారుల దృష్టికి తీసుకుపోతానని తెలిపారు. అనంతరం ఈశ్వరయ్యకు జిల్లాలో వామపక్ష పార్టీ మేధావులు ప్రజాతంత్ర వాదులు పూలమాలలో శాలువాలో బొకేలు ఇచ్చి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో టీచర్స్ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి తోపాటు లెక్కల జోగిరామిరెడ్డి స్కూల్ కరస్పాండెంట్ల అసోసియేషన్ నాయకులు లెక్కల జోగిరామిరెడ్డి బాలవికాస గంగయ్య రమణారెడ్డి తోపాటు సిపిఐ జిల్లా నాయకులు సుబ్బారెడ్డి వీరశేఖర్ సుబ్రహ్మణ్యం మనోహర్ రెడ్డి చంద్రశేఖర్ వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున అభినందన సభకు హాజరుకా రావడం జరిగింది

## తండ్రి వర్ధంతిని ఘనంగా నిర్వహించిన తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** మాజీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి తండ్రి నర్రెడ్డి నారాయణ రెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక తన నివాస గృహంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దివంగత నారాయణ రెడ్డి 2006 ఏడాది అక్టోబర్ 28న కమలాపురం నియోజకవర్గంలోని వీరపునాయునిపల్లి మండలం, గడ్డంవారిపల్లి స్వగ్రామంలో తన 95వ ఏటా స్వర్గస్థులైనారు. తన తండ్రి జ్ఞాపకార్థం పలు సేవా కార్యక్రమాలు చేపట్టామని తులసిరెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తులసిరెడ్డి సతిమణి అలివేలమ్మ, కుటుంబ సభ్యుడు నర్రెడ్డి సంగమేశ్వర రెడ్డి, రమణ, బీసీ ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర, కాంగ్రెస్ నాయకులు డా.సుబ్రమణ్యం, అమర్నాథరెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, బండారు వెంకటేష్, నాగరాజు, రమణ, బుల్లెట్ రాజా పాల్గొన్నారు.

## తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి-సీఐ విశ్వనాథరెడ్డి



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాన్ నేపథ్యంలో భాగంగా భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ విశ్వనాథరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తునందున పాత మిద్దలో ఎవరు నివాసం ఉండవద్దని శిథిలావస్థకు చేరిన మట్టి మిద్దెలు కూలే ప్రమాదం ఉన్నందున అలాంటి ఇళ్ళలోనూ వారు ఇళ్లను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలలో నివాసం ఉండాలని కోరారు. మంగళవారం పట్టణ పరిధిలోని ప్రాంతాలతో పాటు పలు గ్రామాలలో ఎస్సై నాగ మురళి, పోలీస్ సిబ్బందితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజల సంక్షేమం కోసం పోలీస్ శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుందని అన్నారు. పలు ప్రాంతాలలో ప్రజలు బయటకు రాకుండా మైక్ ద్వారా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పిల్లలు యువకులు నది వాగుల వద్దకు వెళ్లి జలాశయాల దగ్గర సెల్ఫీలు దిగుతూ ప్రమాదాలకు గురవుతుంటారని తల్లిదండ్రులు వీటిపై దృష్టి సారించాలని కోరారు. అనంతరం హనుమన గుత్తి గ్రామంలో తాత్కాలికంగా ఏర్పాటుచేసిన పునరావసు శిబిరాలను పరిశీలించారు.

# ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నిర్వహణ అన్యాయము

## ఎం ఎల్ సి - ఎంవి రామచంద్రా రెడ్డి

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఇటీవల ఇన్ సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు కూడా టెట్ క్వాలిఫై కావాలని కోర్టు ప్రకటించడం, దీన్ని కేంద్ర రాష్ట్రాలు పట్టించుకోకపోవడం తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి తెలిపారు.టెట్ పరీక్షలు విద్యా ప్రమాణాలు కోసము, ఉపాధ్యాయు అర్హతను నిర్ణయించడానికి నిర్వహించబడుతాయి. మన రాష్ట్రంలో ఇప్పటికీ సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులు ఎన్నో సంవత్సరాలుగా పిల్లలకు జ్ఞానము పంచుతూ విద్యా సేవలో ఉన్నారు ప్రభుత్వ జాబ్ చేరడం అంటే అనుభవం అర్హత మరియు వారి సామర్తని నిరూపించుకొని ఉద్యోగం పొందుతారు.ఇప్పుడు మరి వారిపై టెట్ పరీక్ష బలవంతం పెట్టడం అంటే వారి సేవలను అవమానపరచడం వారి అనుభవాన్ని నిరాకరించబడడం వారి మీద ఒత్తిడి మరియు మానసికంగా కలగజేయడం. ప్రభుత్వం కొత్తగా నియమాలకు టెట్ తప్పనిసరి, సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు పట్ల ఈ విధాని కొనసాగించడం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు మంచిది కాదని తెలియజేశారు గత 20, 25 సంవత్సరాలుగా ఉపాధ్యాయులుగా సేవలు చేస్తూ వారి వయసు పరంగా మళ్లీ పరీక్షలు రాయడం కష్టంతో కూడిన పని, కావున గవర్నమెంట్ వెంటనే సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయించి వారికి విద్యా వ్యవస్థపై మంచి నమ్మకం కలిగేటట్లు చేయవలెనని తెలిపారు. మరియు ఉపాధ్యాయులకు న్యాయము జరిగేవరకు వారికి అండగా ఉంటానని తెలియజేశారువైద్య కాలేజీలను (ప్రైవేట్ కరణం తక్షణమే తక్షణమే మానుకోవలెను రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు నెలకొల్పిన 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటుక రించాలని నిర్ణయాన్ని ఉపసంహ రించుకోవాలని అన్నారు. ఈ మెడికల్ ఎడ్యుకేషన్ సామాన్య ప్రజలకు మరియు మధ్యతరగతి ప్రజలకు ఒక కలలాగే



మిగిలిపోతాయి ప్రైవేటీకరణ చేయ డం అంటే లాభదాయ పరిశ్ర మలుగా మార్చడమే మరి ముఖ్యంగా వీటి అనుబంధంగా ఏర్పడే హాస్పిటల్ అన్ని కూడా పేద మరియు మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్య భద్రతను ఇస్తాయి అని కావున వెంటనే ప్రైవేటు కరుణ మానుకొని పక్షంలో ప్రజలతో కలిసి ప్రభుత్వం మీద ఒత్తిడి చేసే కార్యక్రము చేపడతామని తెలిపారు

# వైకాపా ,టిడిపి కూటములు రాష్ట్రానికి పట్టిన రాహుకేతువులు.

## వైకాపా ,టిడిపి కూటములు దొందు దొందే. - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.

**కడప. ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** వైకాపా ,టిడిపి కూటమి పార్టీలు రాష్ట్రానికి పట్టిన రాహు కేతువులని ,దొందు దొందే అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ధ్వజమెత్తారు.మంగళవారం కడపలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అరచేతిలో వైకుంఠం చూపించగా ,టిడిపి కూటమి ప్రభుత్వం అరచేతిలో కైలాసం చూపిస్తోందని ఎద్దేవా చేశారు.కూటమి పాలనలో రాష్ట్ర పరిస్థితి పెనం మీద నుండి నిప్పుల పొయ్యిలో పడ్డట్లు తయారైందని ఆవేదన వెలిబుచ్చారు.వైకాపా ప్రభుత్వం తన ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల, అరాచక, ఆటవిక ,మద్య ,గంజాయి, డ్రగ్ ,బూతుల ఆంధ్ర ప్రదేశ్ గా చేసిందని అన్నారు. కనీసం టిడిపి కూటమిపాలనలోనైనా రాష్ట్ర పరిస్థితి మెరుగవుతుంది అని అనుకుంటే అతని కంటే ఘనుడు ఆచంట మల్లన్న అన్నట్లు అంతకంటే అధ్వానంగా తయారైందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల కాలంలోనే గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్క లక్ష ,యాభై వేల కోట్ల రూపాయలు అప్పుచేసి ఆల్ టైం రికార్డు సృష్టించి రాష్ట్రాన్ని అప్పుల కుప్పచేసింది అన్నారు.విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో 15485 కోట్ల రూపాయల అదనపు భారాన్ని విద్యుత్ వినియోగదారులపై మోపి వీరబాదుడు బాధిందన్నారు. మండలానికి నాలుగు మద్యం షాపులు, 40 బెల్ట్ షాపులు అన్న విధంగా మద్యం పాలసీ తయారైంది.మూడు జోకర్లు ఆరు కళావరులు అన్న విధంగా జూదం సాగుతోంది.పాఠశాలలకు సైతం డ్రగ్, గంజాయి దుష్ట సంస్కృతి ప్రాకింది. సూపర్ సిక్స్ హామీలలో ప్రధానమైన హామీలు 16 నెలలు అయినప్పటికీ ఇంకా అమలు కాలేదు.నిరుద్యోగులకు నెలకు 3000 రూపాయలు చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయకుండా యువతను నమ్మించి మోసగించింది. ఆడబిడ్డ నిధి కింద 19 ు 59 సంవత్సరాల మధ్య వయసులో ఉన్న ప్రతి ఆడబిడ్డకు నెలకు 1500 రూపాయలు ఇస్తానని చెప్పి, ఇవ్వకుండా ఆడబిడ్డలను నమ్మించి మోసగించింది.ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీలను నమ్మించి మోసగించింది కూటమి ప్రభుత్వమని తులసిరెడ్డి విరుచుకుపడ్డారు.కూటమి ప్రభుత్వం రైతులను గాలికి వదిలేసింది .రైతులు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదు .అసలు అడిగే వారు లేరు .కొనేవారు లేరు. ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుఉలుకు పలుకు లేకుండా ఉంది. 6400 కోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్మెంట్ కింద, ఉపకార వేతనాల కింద బకాయిలు ఉన్నాయి .విద్యార్థుల ,కాలేజీల భవిష్యత్తు ప్రశ్నార్థక మయింది.ఆరోగ్యశ్రీ కింద నెట్వర్క్ ఆసుపత్రులకు 2,700 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయి .ఆరోగ్యశ్రీ అనారోగ్య శ్రీ గా మారింది.ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేసి పేద విద్యార్థులను వైద్య విద్యకు ,పేద



రోగులను ఉచిత వైద్యానికి దూరం చేసింది కూటమి ప్రభుత్వం .ప్రతిభకు పాడే కట్టింది. ఎన్టీ రామారావు ఆశయాలకు తిలోదకాలు ఇచ్చిందని తులసిరెడ్డి ధ్వజమెత్తారు.రాష్ట్రంలో అటు వైకాపా, ఇటు టిడిపి కూటమి పార్టీలకు ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాల్సిన చారిత్రక ఆవశ్యకత ఎంతైనా ఉందని తులసి రెడ్డి అన్నారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్ గౌడ్, జిల్లా కార్యదర్శి భువన ఏకాదశి రెడ్డి , మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీక్ ,బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కులాయప్ప, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సునీల్, అమర్నాథ్ రెడ్డి ,ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి , చిన్నకోట్ల నాగరాజు, ఐచర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
బుధవారం
29 అక్టోబర్ 2025

## పంట కాలువలపై ఆక్రమణలు తొలగించండి

### రోడ్డుపై నీరు నిలబడకుండా చర్యలు తీసుకోవాలి.
### జనసేన పార్టీ మండల అధ్యక్షుడు శీలంశెట్టి లక్ష్మయ్య



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీ పరిధిలోని సుందరయ్య కాలనీలో ఉన్న కుంట పూర్తిగా నిండడం వలన అక్కడి నుండి నీళ్లు రోడ్డు మీదకు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పోరుమామిళ్ల జనసేన పార్టీ మండల అధ్యక్షుడు శీలం శెట్టి లక్ష్మయ్య పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బద్వేల్ కు వెళ్లే ప్రధాన రహదారి హీరో షోరూం సమీపంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న కాలువలను కొందరు ఆక్రమించి ఇల్లు నిర్మించారని, దానివలన వర్షపు నీరు రోడ్డుపై నిలబడుతుందని తెలిపారు. గతంలో పంట కాలువలు ఉండడం వలన దాని గుండా నీరు వెళ్లేదని, ప్రస్తుతం ఆ పంట కాలువను కూడా ఆక్రమించుకుని నివాస స్థలాలుగా ఏర్పరచుకోవడం వల్ల నీరు రోడ్డుపై నిలిచిపోయిందని లక్ష్మయ్య తెలిపారు. పంట కాలవ ఎన్ని అడుగులు ఉందో దాని రెవెన్యూ అధికారులు పరిశీలించి, ఆక్రమణలను తొలగించి వర్షపు నీరు రోడ్డుమీద ఆగకుండా తగు చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులను కోరారు.ఆర్ అండ్ బి రోడ్డు పరిస్థితి చాలా దారుణంగా ఉందని, బైక్‌లు జారిపడటం, ఆటోలు నిలిచిపోవడం, పాదచారులు నడవలేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. అధికారులు ఈ సమస్యపై వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## మున్సిపల్ స్థలాల అన్యాక్రాంతానికి ఎమ్మెల్యే, టిడిపి నాయకులు మద్దతిస్తారా

### మునిసిపల్ వైస్ చైర్మన్ బంగారు రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** మున్సిపల్ స్థలాల అన్యాక్రాంతానికి ఎమ్మెల్యే, టిడిపి నాయకులు మద్దతిస్తారా అని మునిసిపల్ వైస్ చైర్మన్ బంగారు రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్ లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 27న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించగా అజెండా లో వున్న మున్సిపాలిటీ పరిధిలోని టూ టౌన్ బైపాస్ లో ఉన్న మునిసిపల్ స్థలాన్ని 7, 8 వ వార్డు టీడీపీ నాయకులు కబ్జా చేయడానికి పన్నాగం పన్నారని, అందుకే కౌన్సిల్లో స్థలానికి కంచె వేయాలని అజెండా లో చర్చకు వచ్చినప్పుడు టీడీపీ వారు ఒప్పుకోలేదని వివరించారు. అదేవిధంగా 43, 44 సచివాలయాల వద్ద వున్న మున్సిపల్ స్థలంలో ఓ ప్రవేట్ విద్యాసంస్థల వారు వారి బస్సులు నిలుపుదల చేస్తున్నారని, అక్కడ కంచె వేసి రేకుల షెడ్డు ఏర్పాటు చేసి, తమ మున్సిపాలిటీ చెత్త సేకరణ వాహనాలు నిలపాలని అజెండా లో చేర్చితే దాన్ని వ్యతిరేకించారని గుర్తు చేశారు. అంటే మున్సిపల్ స్థలాల అన్యాక్రాంతానికి టిడిపి నాయకులు, ఎమ్మెల్యే మద్దతు పరోక్షంగా వుందని స్పష్టమవుతుందన్నారు. అదేవిధంగా ఎగ్జిబిషన్ అంశం పై టెండర్ దక్కించుకున్న గుత్తేదారులు పూర్తి మొత్తం చెల్లించే వరకు వర్క్ ఆర్డర్ ఇవ్వరాదని మున్సిపల్ చైర్మన్ పేర్కొన్నారని, కమిషనర్ అందుకు విరుద్ధంగా కేవలం 50 లక్షలు చెల్లించగానే వర్క్ ఆర్డర్ ఇవ్వడం సరికాదని, ఇప్పటికి ఇంకా ఆ గుత్తేదారు దాదాపు 90లక్షల వరకు చెల్లించాల్సి వుందని తాము కమిషనర్ వివరణ కోరితే ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఇది కోర్టు పరిధిలో అంశం చర్చించే అవసరం లేదనడం వెనుక ఆంతర్యం ఏమిటో వివరించాలన్నారు. ఎమ్మెల్యే వరద కమిషనర్ ను మందలించాల్సింది పోయి కమిషనర్ కు వత్తాసు పలకడం చూస్తే ఎగ్జిబిషన్



ద్వారా రావాల్సిన మున్సిపల్ ఆదాయాన్ని గండి కొట్టడానికి ఆయన మద్దతు కూడా వుందనిపిస్తోందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రతి సారీ తాము అవినీతి చేశామని విమర్శిస్తున్నారని, ఈ తరుణంలో 2024 జూలై 8న మునిసిపల్ పరిధిలో 2019 నుండి 2024 మధ్య జరిగిన వర్క్ లలో అవినీతి జరిగిందని ముఖ్యమంత్రి కి లెటర్ ఇచ్చి విజిలెన్స్ ఎంక్వైరి కోరగా వారు 20 రోజుల పాటు ఎంక్వైరీ నిర్వహించారని, ఈ నేపథ్యంలో వారు ఇచ్చిన రిపోర్ట్ బహిర్గతం చేసి తమ అవినీతిని ఎందుకు నిరూపించలేదని ప్రశ్నించారు. అవినీతి అంతా వరద హయాంలోనే జరిగిందని, మైదుకూరు రోడ్డులో కాల్వల నిర్మాణం కోటి రూపాయల పనిచేసి,5 కోట్ల బిల్లులు పెట్టలేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మేకల ఓబులేసు, చిన్న ఓబులేసు, రవికుమార్ పాల్గొన్నారు.

## నేహా స్కాన్ సెంటర్ సీజ్ చేసిన డిప్యూటీ డిఎంహెచ్ఓ గీత, డెమో భారతి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక గాంధీ రోడ్డు లోని సియన్ఆర్ నర్సింగ్ హెూమ్ లోని నేహా స్కాన్ సెంటర్‌ను మంగళ వారం ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గీత, డెమో భారతి సీజ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫిర్యాదుదారుడు ఇచ్చిన కంప్లైంట్ మేరకు ఆర్ యంపి క్లినిక్‌నకు స్కానింగ్ మిషన్ తీసుకెళ్లినట్లు విచారణలో వెళ్ళడైనా కారణంగా చట్టరీత్యా స్కాన్ మిషన్ బయటికి తీసుకెళ్ళ కూడదనె నిబంధన కారణంగా స్కానింగ్ మిషన్ సీజ్ చేసి జిల్లా కార్యాలయంనకు తీసుకెళ్తున్నామని, ఎవ్వరైనా ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం స్కానింగ్ మిషన్ ను రిజిస్టర్డ్ సెంటర్ లో ఉపయోగించాలని అలాగే లింగ నిర్ధారణ చెస్తే చట్ట రీత్యా కఠిన శిక్షలు అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్ వెంకటేశ్వర్లు, మరియకుమారి, కన్సల్టెంట్ పాలేశ్వర రావ్ పాల్గొన్నారు.

## 40 కుటుంబాలు చేరినట్లుగా గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదం

### నాలుగు కుటుంబాలతో ఒరిగిందేమీ లేదు – మండల కన్వీనర్ అంబకపల్లె బాబు రెడ్డి

**పులివెందుల, మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలో నాలుగు కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరడం వలన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వచ్చిన నష్టం ఏమీ లేదని లింగాల మండల కన్వీనర్ అంబక పల్లె బాబు రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ మంగళవారం లింగాల మండలం అంకెవాని పల్లె గ్రామానికి చెందిన నాలుగు కుటుంబాలు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బీటెక్ రవి సమక్షంలో టిడిపి పార్టీలో చేరడం జరిగిందన్నారు. పార్టీలో చేరిన వారిలో ఎంపీటీసీ భీముడు గతంలోనే తెలుగుదేశం పార్టీ నాయకులతో లోపాయకారి ఒప్పందం చేసుకున్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు. గతంలో బీటెక్ రవి ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా భీముడు బీటెక్ రవికి ఓటు వేసిన విషయం కూడా మా పార్టీ నాయకులందరికీ తెలిసిన విషయమేనన్నారు. భీముడు కుటుంబానికి చెందిన నాలుగు కుటుంబాలు ప్రత్యక్షంగా టిడిపి కండువాలు కప్పుకోవడం జరిగిందన్నారు. దీనికి తెలుగుదేశం పార్టీ వారు 40 కుటుంబాలు చేరినట్లుగా గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. భీముడు లాంటి స్క్రాప్ నాయకులు వెళ్లడం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మంచిదేనన్నారు. ఇలాంటి వారు వెళ్లడం వలన అసలు సిసలైన వైఎస్ఆర్సిపి సైనికులు ఎవరో పార్టీకి తెలుస్తుంది అన్నారు. పులివెందులను అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న పులివెందుల టిడిపి నాయకులు గడచిన 17 నెలల కాలంలో పులివెందుల ప్రాంతానికి ఏమి అభివృద్ధి చేశారో చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, రైతు భరోసా వంటి పథకాలను అటకెక్కించడం జరిగిందన్నారు. పులివెందుల అభివృద్ధి అంటే గుర్తుకు వచ్చేది వైఎస్ కుటుంబమని ఈ నియోజకవర్గంలోని ప్రజలందరికీ తెలుసు అన్నారు. టిడిపి నాయకులు కేవలం తమ ఉనికిని కాపాడుకునేందుకు మాత్రమే వైయస్ కుటుంబం పైన, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పైన బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.



పులివెందుల అభివృద్ధిపై చర్చకు టిడిపి నాయకులతో మా పార్టీ కార్యకర్త కూడా సిద్ధంగా ఉన్నారన్నారు. టిడిపి పాలనలో, గతంలో దివంగత వైయస్సార్, ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి పర్యవేక్షణలో పులివెందుల నియోజకవర్గం ఏ విధంగా అభివృద్ధి చెందిందో ఒక్కసారి గుండెల మీద చేయి వేసుకొని ఆలోచిస్తే తెలుస్తుంది అన్నారు. ఈమధ్య పులివెందుల ఇంచార్జ్ బీటెక్ అవి మాట్లాడుతూ వైసీపీలో పొట్టుపోయి గట్టివారి నిలబడుతున్నట్లు చెప్పాడన్నారు. ఆయన చెప్పినట్లుగా వైసీపీలో నిజంగానే పొట్టు పోయి గట్టివారి నిలబడుతున్నారని అంబకవల్లి బాబు రెడ్డి తెలిపారు.

## లోతట్టు గ్రామాలను పరిశీలించిన అధికారులు



**ఖాజీపేట, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాన్ ప్రభావంతో మండల వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్న నేపథ్యంలో ఖాజీపేట మండల పరిధిలోని కొమ్మలూరు, త్రిపురవరం గ్రామాలను మంగళవారం మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్, ఖాజీపేట సీఐ వంశీధర్‌తో కలిసి సందర్శించారు. వర్షాల కారణంగా ఉప్పొంగిన వాగులను,నదులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వర్షం కొనసాగుతున్న సమయంలో ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, నీటి ప్రవాహాల వద్దకు వెళ్లరాదని, ఎవ్వరూ వాగు,నదుల నీటిలోకి దిగవద్దని సూచించారు. ప్రమాదకర పరిస్థితుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్థులకు హెచ్చరికలు జారీ చేశారు.తదుపరి ఖాజీపేట మండల అభివృద్ధి అధికారి దివిజాసంపతి త్రిపురవరం గ్రామాన్ని సందర్శించి వాగు ప్రవాహాన్ని పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ మొంథా తుఫాన్ ప్రభావంతో త్రిపురవరం గ్రామ పంచాయతీ "రెడ్ అలర్ట్"లో ఉందని, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

## నష్టపోయిన ప్రతి బాధితులకు పక్కా ఇండ్లు నిర్మిస్తాం

**కాశినాయన, మేజర్‌న్యూస్ :** కాశి నాయన మండలం సావిశెట్టి పల్లె గ్రామంలో భారీ వర్షం కారణంగా ఎస్సీ కాలనీలో 30 కుటుంబాలకు చెందిన మట్టిమిద్దెలు,బోధ కొట్టాలు వర్షానికి ఇబ్బందులు పడడంతో విషయం తెలుసుకున్న బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే వారిని పునావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. సాయంత్రం ఆమె సామిశెట్టిపల్లి గ్రామానికి చేరుకొని స్వయంగా బాధితులతో మాట్లాడి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు.. వెంటనే బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ కు ఫోన్ ద్వారా సమస్యను వివరించి వర్షం తగ్గిన వెంటనే బాధితులకు పక్కా గృహాలు నిర్మించాలని కోరారు. అనంతరం బాధితులకు దుప్పట్లు, బిస్కెట్లు,వాటర్ బాటిల్లు అందజేశారు. ఆమె మాట్లాడుతూ.. సుమారు 25 సంవత్సరాల క్రితం నిర్మించిన మిద్దెలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరాయని తమ దృష్టికి వచ్చిందన్నారు. వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి వర్షాలు తగ్గిన వెంటనే వారికి అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. వారికి కావలసిన అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదని తాము అన్ని విధాల అండగా ఉంటామని బాధితులకు భరోసా కల్పించారు. ఆమె దృష్టికి వచ్చిన పలు సమస్యలను వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా వివరించి సమస్యను సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో



తాసిల్దార్ వెంకటసుబ్బయ్య, బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ బంగారు గురువిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి,సర్పంచ్ సగిలి వర ప్రసాద్, శ్రీనివాసరెడ్డి,పంగా రవీంద్రారెడ్డి, రోహిత్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, సుబ్బారెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, చెన్నారెడ్డి, చిన్న రమణారెడ్డి గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అప్పర్ సగిలేరు ప్రాజెక్టును సందర్శించిన ఆర్డిఓ చంద్రమోహన్



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని దిగువ తంబళ్లపల్లె సమీపంలో సగిలేరు నదిపై ఉన్న అప్పర్ సగిలేరు ప్రాజెక్టు ఆనకట్టను మంగళవారం సాయంత్రం బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్ పరిశీలించారు ప్రకాశం జిల్లాలోని నల్లమల్ల అడవులలో విస్తారంగా వర్షాలు కురుస్తూ ఉండడంతో సగిలేరు నది పొంగి ప్రవహించే ప్రమాదం ఉందని ఆర్డిఓ ఆనకట్ట ను పరిశీలించి రెవిన్యూ అధికారులు మరియు నీటి పారుదల శాఖ అధికారులతో తగు సూచనలు చేశారు అధికారులు అప్రమత్తంగా ఉండాలని నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల వల్ల ప్రమాదం పొంచి ఉందని అధికారులకు ముందస్తుగా తగు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో స్పెషల్ అఫీసర్ డ్రామా పీడీ ఆదిశేషారెడ్డి ఈ.ఈ మల్లికార్జున కలసపాడు ఎమ్మార్వో మధుర వాణి పోరుమామిళ్ల ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి ఇరిగేషన్ ఏ ఈ కొండారెడ్డి రెడ్డి డి ఈ ఈ శ్రీకాంత్ ఇరిగేషన్ ఏఈ సృజన డిప్యూటీ తాసిల్దారు మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య అభినందన సభ

### కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వై వి. సుదర్శన్ రెడ్డి

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర సిపిఐ పార్టీ కార్యదర్శిగా ఎన్నికై తొలిసారిగా కడపకు వచ్చినటువంటి కడప ముద్దుబిడ్డ అలుపెరుగని పోరాటయోధుడు, జి ఈశ్వరయ్య ని మంగళవారం కడప హరిత ఫంక్షన్ హాల్లో అభినందన కార్యక్రమాన్ని కడప జిల్లా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలోకౌలు రైతు సంఘం, రైతు సంఘం నాయకులు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి వై వి. సుదర్శన్ రెడ్డి, రైతు సంఘం కడపజిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్, రైతు సంఘం అధ్యక్షుడు ఎంవి సుబ్బారెడ్డి , కౌలు రైతు సంఘం గౌరవాధ్యక్షులు తకోలి మనోహర్ రెడ్డి, శంకర్ రెడ్డి, గోసెట్టి రామ్మూర్తి, రైతు సంఘం సహాయ కార్యదర్శి చిలుంగారి పెద్ద పుల్లయ్య తదితరులు పాల్గొని అభినందన సభను విజయవంతం చేశారు.

## సైనిక్ స్కూళ్లలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : 2026-27 విద్యా సంవత్సరానికి 6, 9 తరగతులలో ప్రవేశాల కోసం ఎన్‌టిఏ నోటిఫికేషన్ విడుదల చేసింది. దరఖాస్తుల గడువు అక్టోబర్ 30తో ముగియనుంది. 10- 12 ఏళ్లు (6వ తరగతి), 13-15 ఏళ్లు (9వతరగతి) మధ్య వయస్సు ఉన్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు అవకాశం ఉంటుంది. ప్రవేశ పరీక్ష జనవరి రెండో వారంలో జరుగుతుంది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బీటెక్ రవి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని శ్రీకర కళ్యాణమండపం నందు మంగళవారం లింగాల మండలం ఎంఈఓ రామకృష్ణయ్య కుమార్తె వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు ఎంఈఓ ప్రత్యేక ఆహ్వానం మేరకు పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులై సృజన, ప్రవీణ్ లను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వివాహ బంధం అతి పవిత్రమైనదని తెలియజేస్తూ వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. అనంతరం వివాహ వేడుకలలో బీటెక్ రవితో పలువురు కలిసి వివాహ వేడుకలలో ఆనందగా గడిపారు. ఈ వివాహ వేడుకలలో ఎంఈఓ బంధుమిత్రులు టిడిపి నాయకులు తదితరు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమం

### మబ్బుచింతల పల్లి,వికొత్తపల్లిలో కోటి సంతకాలు చేపట్టిన వైఎస్ఆర్సీపీ వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి, జడ్పీటీసీ కోకటం వెంకటబయపు రెడ్డి, మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి,ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,మాజీ పీసీబీ సభ్యులు మరక శివకృష్ణ రెడ్డి

**వేముల, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా వైసీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమం ను మంగళవారం సాయంకాలం వేముల మండలం లోని స్థానిక మబ్బుచింతలపల్లి, తుమ్మలపల్లి, వి.కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలో వైఎస్ఆర్సీపీ వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి,వేముల జడ్పీటీసీ కోకటం వెంకటబయపు రెడ్డి,వేముల మండల పరిశీలకులు లింగాల రామ లింగారెడ్డి,ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,మాజీ పీసీబీ సభ్యులు మరక శివకృష్ణరెడ్డి ఆద్వర్యం లో కార్యక్రమం ను చేపట్టారు.రాష్ట్రం లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాలలో భాగం గా వారు మబ్బుచింతలపల్లి, తుమ్మల పల్లి,వి కొత్తపల్లి గ్రామం లో సంతకాలను సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమంలో భాగంగా మబ్బుచింతపల్లి ,వి కొత్తపల్లి,తుమ్మలపల్లి గ్రామంలో కోటి సంతకాల కార్యక్రమం ను చేపట్టాం అని అన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. బడుగు, బలహీనవర్గాల ప్రజల ఉన్నతి కోసం మన వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీలను నిర్మాణానికి పూనుకుందన్నారు. వీటిలో 7 పూర్తి అయ్యాయని, రాష్ట్రంలో అభివృద్ధే జరగలేదంటూ కూటమి నాయకులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరోగ్యశ్రీ



కింద అందించే సేవలు బంద్ అయ్యాయని అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ జరగకుండా ఆపేందుకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని తమ అధినేత వైఎస్ జగన్మోహన రెడ్డి చేపట్టారన్నారు. అందులో భాగం గా సంతకాల సేకరణ చేపట్టాం అని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ చందా మల్ రెడ్డి, లవనూరు మహేశ్వర్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు బొజ్జ శివశంకర్ రెడ్డి,మల్లారెడ్డి,మహేశ్వర్ రెడ్డి,అంకిరెడ్డి, రాజా వేణుగోపాల్ రెడ్డి,వెన్నపూస వీరాంజనేయ రెడ్డి,సుధాకర్ రెడ్డి,జిల్లా విజయశేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ లక్ష్మీరెడ్డి,నాగసుబ్బరాయుడు,గంగిరెడ్డి, వర్ర రవీంద్ర రెడ్డి,యువజన విభాగం కార్యనిర్వాహక సభ్యులు చల్లా సునీల్ కుమార్ ,బీసీ ప్రధాన కార్యదర్శి సుదర్శన్, సుభాష్ రెడ్డి, మధు,శ్రీనివాసులు, నీలావతి , మల్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## మఠం మఠాధిపతి నియామకం కొరకు వినతుల వెల్లువ

### దక్షిణాది రాష్ట్రాల నుండి భారీగా తరలి వచ్చిన భక్తులు

**బ్రహ్మంగారి మఠం, మేజర్‌న్యూస్ :** భూత భవిష్యత్తు వర్తమాన కాలజ్ఞాన సృష్టికర్త జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 11వ మఠాధిపతి శ్రీశ్రీశ్రీ వీరభోగ వసంత వెంకటేశ్వర స్వాముల వారు శివైక్యం పొందిన అనంతరం 12వ మఠాధిపతి నియామకం కొరకు కుటుంబ సభ్యులలో సఖ్యత లేక కోర్టును ఆశ్రయించగా హైకోర్టు ఉత్తర్వులు మేరకు ధార్మిక పరిషత్ ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ రీజనల్ అధికారి చంద్రశేఖర్ ఆజాద్ అధ్యక్షతన కమిటీని నిర్ణయించి 12వ మఠాధిపతి నియామకం కొరకు సాంప్రదాయ బద్ధంగా చట్టాల అనుసరించి అదే మఠంకు సంబంధించిన ఆచారాలు కట్టుబాట్లతో పరిధిలోకి తీసుకొని స్వామీజీలు శిష్యుల అభిప్రాయాలు హిందూ సాంప్రదాయకు చెందిన భక్తుల అభిప్రాయాలను తెలుసుకుని నివేదిక వెల్లబుచ్చమని చెప్పిన నేపథ్యంలో మంగళవారం నాడు బ్రహ్మంగారిమఠం మఠం పరిధిలో అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా దక్షిణాది రాష్ట్రాల నుండి భారీగా స్వామివారి భక్తులు తరలివచ్చి తమ అభిప్రాయాన్ని వెల్లడించారు

**భారీ వర్షాన్ని లెక్కచేయని భక్తులు**

ధార్మిక పరిషత్ దేవాదాయశాఖ సంయుక్త నిర్వహణలో బ్రహ్మంగారిమఠం 12వ మఠాధిపతి నియామకం కొరకు అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించగా తెలుగు రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మఠంలో భారీ వర్షం కురిసిన స్వామి వారి మీద ఉన్న భక్తి భావనతో మఠానికి అదే సాంప్రదాయానికి చెందిన అదే కుటుంబానికి చెందిన వ్యక్తులు మఠాధిపతిగా ఉండాలని అభిప్రాయంతో తమ అభిప్రాయాన్ని వెల్లబుచ్చాలని వర్షాన్ని కూడా లెక్కచేయకుండా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి తమ అభిప్రాయాన్ని వెళ్లబుచ్చారు

**రీజనల్ జాయింట్ కమిషనర్ మాటల్లో**



హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ధార్మిక పరిషత్ ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ నిర్వహణలో బ్రహ్మంగారిమఠం మఠాధిపతి నియామకం కొరకు తనను నియమించడం జరిగిందని నేడు అదే సాంప్రదాయం చెందిన భక్తులు స్వామీజీలు శిష్యుల చేత అభిప్రాయ స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఇక్కడ దాదాపు 3 వేల మందికి పైగా భక్తులు తమ అభిప్రాయాన్ని వెళ్ళబుచ్చారని భక్తులు వెల్లబుచ్చిన అభిప్రాయాలను తాము పరిగణలోకి తీసుకొని తొమ్మిది రోజుల లోపల ధార్మిక పరిషత్‌కు నివేదికను పంపించడం జరుగుతుందని తదుపరి ధార్మిక పరిషత్తు బ్రహ్మంగారి మఠం 12వ మఠాధిపతి మీ నియమించే కార్యక్రమం తీసుకుంటుందని వారు తెలిపారు. మైదుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివ శంకర్ ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్ మరియు పోలీస్ వారు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని క్యూలైన్ బారికెడ్లు ఏర్పాటు చేసి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్త తీసుకున్నారు.

## మైలవరం దక్షిణ కాలువను పరిశీలించిన ఆర్డిఓ జాన్ వెర్విన్

**కమలాపురం, మేజర్‌న్యూస్ :** ఇటీవల కాలంలో మైలవరం దక్షిణ కాలువ గండి పడిన విషయం తెలుసుకున్న ఆర్డీవో జాన్ ఎర్విన్ మంగళవారం తాసిల్దార్ శివరామి రెడ్డితో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 రోజుల క్రితం మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామ సమీపంలో మైలవరం దక్షిణ కాలువకు గండి పడిన విషయం తెలుసుకొని వాటిని పరిశీలించామన్నారు ప్రస్తుతము తుఫాను ప్రభావం ఉన్న ఎలాంటి నష్టం వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా అన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు అదేవిధంగా గండి పడిన ప్రాంతం నుంచి పొలాల్లోకి నీళ్లు వెళుతున్నాయని రైతులు ఫిర్యాదు చేశారని వెంటనే మైలవరం దక్షిణా కాలువ ఇంజనీర్లు కు వెంటనే గండిని పూడ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించామన్నారు ప్రస్తుతము తుఫాను వలన ఎలాంటి నష్టాలు జరగకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు తుఫాను ప్రభావం ఎక్కువగా ఉంటుందని గ్రామ ప్రజలు ఎవరు వంకలు, వాగులు, చెరువుల వద్దకు పోవద్దని గ్రామాలలో టామ్ టామ్ వేయించామన్నారు తుఫాన్ చర్యల్లో భాగంగా రెవిన్యూ శాఖ నుంచి ఎలాంటి సహాయ సహకార కావాలన్నా అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు ప్రస్తుతము మండలంలో ఎలాంటి డామేజ్ లేదని ఒకవేళ అలాంటివేదన ఉంటే పునరావాస కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశామని అందుకు రెవిన్యూ యంత్రాంగం అన్ని చర్యలు



చేపడుతుందన్నారు ప్రజలు కూడా అనవసరంగా బయట తిరగవద్దని అత్యవసరమైతే తప్ప ఎవరు బయటకు రావద్దని ఆయన తెలిపారు తాసిల్దార్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని సిబ్బంది ఎప్పటికీ అందుబాటులో ఉంటారని ఏదైనా ప్రమాదం జరిగినట్టు తెలిస్తే వెంటనే తాసిల్దార్ కార్యాలయం సిబ్బందికి ఫోన్ ద్వారా తెలుపవచ్చునన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ నజీర్ వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# కాల్వలో వ్యర్థాలు తొలగించాలి

## ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మొంథా తుపాన్ నేపథ్యంలో కాల్వలో వ్యర్థాలు తొలగించాలని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని మైదుకూరు రోడ్డు, రిలయన్స్ పెట్రోల్ బంక్,సినిహబ్ వద్ద రోడ్ల మీద వర్షపు నీరు నిలిచిపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నందున తుపాన్‌ని సైతం లెక్కచేయకుండా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అధికారులను వెంటబెట్టుకొని వర్షపు నీరు నిలిచిపోకుండా సహాయక చర్యలు చేపట్టారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో కాల్వల్లోని వ్యర్థాలను తొలగించాలని, వర్షపు నీరు, డ్రైనేజీ నీరు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని రోడ్ల మీద వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పెన్నా పరివాహక లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, మొంథా తుపాన్ ప్రభావం తగ్గేంత వరకు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సహాయక చర్యలు అందించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సాయిశ్రీ,లమాజీ జడ్పీటీసీ సభ్యులు తోట మహేశ్వర రెడ్డి, ప్రొద్దుటూరు మండలం ప్రత్యేక అధికారి, డిసిఓ వెంకట సుబ్బయ్య, కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ కొండయ్య, తహసీల్దార్ గంగయ్య, ఆర్ అండ్ బి ఈఈ రామాంజనేయులు, డిఈ నరసింహులు, ఏఈ వెంకట రమణ, శివాలయం దేవస్థానం ధర్మకర్త సోమా తిరుమలనాథ్, కొత్తపల్లె పంచాయతీ వార్డు మెంబర్ కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# లోతట్టు గ్రామాలను సందర్శించిన తహసిల్దార్ శోభన్ బాబు



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాన్ నేపథ్యంలో భారీ వర్షాల కారణంగా లోతట్టు గ్రామాలను తహసిల్దార్ శోభన్ బాబు సందర్శించారు. మంగళవారం మండల పరిధిలోని హనుమన్న గుత్తి, బిస్మిల్లా బాదు గ్రామాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా అయినా మాట్లాడుతూ పెన్నా నది పరివాహక ప్రాంతమైన బిస్మిల్లా బాదు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నీటి ప్రవాహాల వద్దకు పెన్నా నది వద్దకు, వాగులు దగ్గరకిఎవరు వెళ్ళవద్దని సూచించారు. అనంతరం హనుమన గుత్తి గ్రామంలో పునరావసు శిబిరంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ ను ఆయన పరిశీలించారు. రెవెన్యూ సిబ్బంది గ్రామాలలో అందుబాటులో ఉన్నారని తెలిపారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

# వాగులు, చెరువుల అంకట్ట వద్దకు ఎవరూ వెళ్లవద్దు

## వల్లూరు ప్రజలకు ఎస్సై పెద్ద ఓబన్న హెచ్చరిక

## ప్రభుత్వం పట్ల ప్రజల భద్రతకే ప్రాధాన్యం

## వల్లూరులో అప్రమత్తంగా ఉన్న పోలీసులు

## ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై ఓబన్న పర్యవేక్షణలో సమగ్ర చర్యలు..





**వల్లూరు, మేజర్‌న్యూస్ :** తుఫాను కారణంగా జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజల భద్రత కోసం ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది, జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు వల్లూరు మండల పరిధిలో ఎస్సై పెద్ద ఓబన్న తన సిబ్బందితో కలిసి గ్రామాల వారీగా పర్యటించి పరిస్థితులను పరిశీలించారు, వల్లూరు మండల పరిధిలోని వాగులు, వంకలు, చెరువులు, ఆదినిమాయపల్లి ఆనకట్ట, పుష్పగిరి నది పరిసర ప్రాంతాలకు ప్రజలు వెళ్లకూడదని ఆయన హెచ్చరించారు, పైడి కాలువ వంక సమీప ప్రాంతాల్లో కూడా అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు, తుఫాను ప్రభావంతో ఎవరైనా ఇబ్బందులు ఎదుర్కొంటే వెంటనే పోలీసులకు లేదా స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు, అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బందులు పడుతున్న ప్రజల కోసం గంగాయపల్లెలోని ఏపీ మోడల్ స్కూల్ లో షెల్టర్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు, ప్రజల కోసం వసతులు కల్పించబడ్డాయని పేర్కొన్నారు, ప్రభుత్వం ప్రజల భద్రతను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటుందని, ఎవరూ భయపడవలసిన అవసరం లేదని ఎస్సై తెలిపారు, వాగులు, వంకలు, చెరువులు, నదులు, ఆదినిమాయపల్లి డ్యాం, ప్రాంతాల్లో చేపలు పట్టడానికి, నీటిలో దిగడానికి ఎవరూ వెళ్లకూడదని హెచ్చరించారు, ప్రజలు సహకరించి సురక్షితంగా ఉండాలని ఎస్సై పెద్ద ఓబన్న తెలియపరిచారు..

# 2018 పోక్సో ముద్దాయికి శిక్ష, జరిమానా

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మైనర్ బాలిక ను అత్యాచారం చేసిన కేసులో ముద్దాయికి జీవిత ఖైదు, జైలు శిక్ష, రు.2500/- జరిమానాను పోక్సో కోర్టు ఇంచార్జ్ జడ్జి, 3వ అడిషనల్ జడ్జి ప్రవీణ్ కుమార్ మంగళవారం విధించారు. ప్రొద్దుటూర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో 2018 లో వన్ టౌన్ పోలీసు స్టేషను పరిధిలోని నడింపల్లికి చెందిన షేక్ సున్నంబట్టి జలాలుద్దీన్ అలియాస్ జలాల్, 16 సంవత్సరాల మైనరు బాలికను మభ్యపెట్టి అత్యాచారం చేసినందున బాలిక గర్భవతి అయి ఒక ఆడబిడ్డ పుట్టినందున మైనర్ బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి వన్ టౌన్ ఎస్సై నారాయణ యాదవ్ కేసు నమోదు చేయగా, అప్పటి డీఎస్పీ లు కొల్లి శ్రీనివాసరావు, లోసారి సుధాకర్ విచారణ చేసి ఛార్జ్ షీట్ దాఖలు చేయగా, స్పెషల్ అడిషనల్ పిపి వేణుగోపాల్ ఆధ్వర్యంలో సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరిచి సాక్ష్యాధారాలతో నేర నిరూపణ చేశారు. కాగా ఇందుకు కృషి చేసిన ఇప్పటి డిఎస్పీ భావన ప్రస్తుత వన్ టౌన్ సి.ఐ తిమ్మా రెడ్డి, కోర్ట్ మానిటరింగ్ ఏ.ఎస్.ఐ ఎ.నాగేంద్ర, ప్రొద్దుటూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ రాజశేఖర్ లను జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ అభినందించారు.

# తుఫాన్ నేపథ్యంలో ప్రత్యేక అధికారుల నియామకం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** 30వ తేదీ వరకు మొంథా తుఫాను కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ జారీ చేసిన సూచనల మేరకు, ప్రొద్దుటూరు మండలంలోని ప్రతి సచివాలయానికి మండల స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినట్టు తహసీల్దార్ గంగయ్య తెలిపారు. కాకిరేణిపల్లెకు డిప్యూటీ ఎంపిడివో పి. రామాంజనేయ రెడ్డి, చౌడూరు కు పి. ఆర్ ఏఈఈ బి. వి. గణేష్, పెద్దశెట్టిటపల్లికు ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ ఎన్. నాగ భరత్ రెడ్డి, చౌటపల్లికి ఐసిడిఎస్ సిడిపి అరుణ కుమారి, దొరసానిపల్లికి ఎంఈవో -1 బి. సావిత్రమ్మ, గోపవరం కు వెలుగు ఏపీఎం వెంకట సుబ్బమ్మ, చెన్నంరాజుపల్లి కు ఎంఈఓ 2 కె. శోభా రాణి, కామనూరుకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి. హనీఫ్ బాబా, కొత్తపల్లి, సర్విరెడ్డి పల్లె, మోదమీదిపల్లి కు హౌసింగ్ ఏఈఈ కె. ఎల్. సుబ్రమణ్యం, ఉప్పరపల్లి కు ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ మహేశ్వర రెడ్డి, తాళ్లమాపురం కు ట్రాన్స్ కో అసిస్టెంట్ ఇంజనీర్ నరసింహా రెడ్డి, సీతంపల్లి, యర్రగుంట్లపల్లి, రేగులపల్లి కు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుమన్, కల్లూరుకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి. అర్చన, నంగనూరుపల్లి కి వ్యవసాయ అధికారి వర హరి, సోములవారిపల్లి కు మండల వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సరస్వతి లను నియమించామని వివరించారు. వారు భారీ వర్షపాత పరిస్థితిని పర్యవేక్షించి, వారికి కేటాయించిన అధికార పరిధిలో క్రింద వివరించిన విధంగా తక్షణ అవసరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. వీరు తమ సంబంధిత సెక్రటేరియట్‌లు/గ్రామాలకు రిపోర్టు చేయాలని సూచించారు.

# బుధవారం కూడా సెలవు దినముగా ప్రకటన

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్** వై యస్ ఆర్ కడప జిల్లా ఉప విద్యాశాఖాధికారులకు, మండల విద్యాశాఖాధికారులకు మరియు అన్ని యాజమాన్యముల ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ముఖ్య విజ్ఞప్తి. వాతావరణ శాఖ "మంథా " తుఫాను హెచ్చరికల నేపథ్యంలో వై యస్ ఆర్ కడప జిల్లా గౌరవ కలెక్టర్ వారి ఆదేశములు మేరకు జిల్లా నందుగల అన్ని యాజమాన్య మరియు అన్ని కేటగిరీల పాఠశాలలకు రేపు అనగా 29.10.2025 ( అనగా బుధవారం) సెలవు ప్రకటించడం అయినది. ఎవరైనా స్టడీ క్లాసుల పేరుతో కానీ, అదనపు తరగతుల పేరుతో కానీ పాఠశాల నిర్వహించిన ఎడల వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకొనబడునని తెలియజేయ వలసినదిగా కలెక్టర్ వారు ఆదేశించేయున్నారు. ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులు మరియు ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు వారి పిల్లలను ఇంటి వద్ద సురక్షితంగా ఉంచి, బయటకు పంపకుండా జాగ్రత్త వహించవలసినదిగా వివిధ శాఖల సమన్వయంతో తగు సూచనలను అందించగలరు.